# విస్తారంగా వర్షాలు కురుస్తున్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలి

## రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపుఅచ్చెన్నాయుడు

**-పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్, ఎస్పీలతో ఫోన్ లో మాట్లాడి పరిస్థితులను తెలుసుకున్న మంత్రి**

**-ఈదురుగాలులు కారణంగా నేలకొరిగిన చెట్లు తొలగించి రాకపాకలకు అంతరాయం లేకుంగా చూడాలని ఆదేశం**

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:- బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావం కారణంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నందున పార్వతీపురం మన్యం జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఇన్ ఛార్జ్ మంత్రి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్, ఎస్పీలతో ఫోన్ లో మాట్లాడి వరద పరిస్థితిని అడిగి తెలుసుకున్న మంత్రి అచ్చెన్నాయుడు, పరిస్థితిని ఎదుర్కొనేందుకు బృందాలు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. అవసరమైతే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. ఈదురు గాలులు కారణంగా నేలకొరిగిన చెట్లు తొలగించి రాకపోకలకు అంతరాయం లేకుంగా చూడాలని ఆదేశించారు. విపత్తు బృందాలు పరిస్థితులను పరిశీలించాలని ఆదేశించారు. వరద పరిస్థితిని ఎప్పటికప్పుడు అంచనా వేయాలని అధికారులకు ఆదేశించారు. విద్యుత్ సరఫరాతో పాటు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. కాల్వలు, చెరువులకు గండ్లు పడకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఇరిగేషన్ అధికారులను మంత్రి ఆదేశించారు. గాలులు, భారీ వర్షాల సమయంలో ప్రజలు బయటకు రావద్దని మంత్రి విజ్ఞప్తి చేశారు. నాగావళి, వంశధార నదుల్లో వరద ఉధృతి పెరగడంతో నదిపరివాహక ప్రజలను అప్రమత్తం చేసి వారినిసురక్షిత ప్రాంతాల నుతరలించాలని సూచించారు. జలదిబ్బంధంలో ఉన్న గ్రామాల ప్రజలకు అవసరమైన సహాయం అందించి వారిని సురక్షిత ప్రాంతాలను తరలించాలని సూచించారు. జిల్లాలో వరద పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలియ జేయాలని అధికారులకు ఆదేశించారు. కంట్రోల్ రూమ్ సేవలతో పాటు అధికారులు అందు బాటులో ఉండాలని అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.



# సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ ద్వారా జీఎస్టీ తగ్గింపుతో

## ప్రజలకు చేకూరే లబ్ధిపై అవగాహన కలిగించాలి

### జిల్లా కలెక్టర్ ఎన్. ప్రభాకర్ రెడ్డి

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:- సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ ద్వారా జీఎస్టీ తగ్గింపుతో ప్రజలకు చేకూరే లబ్ధిపై వారికి అవగాహన కలిగించాలని జిల్లా కలెక్టర్ ఎన్. ప్రభాకర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జీఎస్టీ శాఖ, పారిశ్రామిక శాఖ, చేనేత పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జీఎస్టీ ఎగ్జిబిషన్, వర్క్ షాప్, సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా సంస్థ,ఒక జిల్లా,ఒక ఉత్పత్తిపై అవగాహన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సెప్టెంబర్ 22, 2025 నుండి తగ్గించిన జీఎస్టీ వల్ల ప్రజలకు ఆర్థికంగా మేలు కలుగుతుందని అన్నారు.జీఎస్టీ సంస్కరణలు 2.0 కార్యక్రమానికి విస్తృత ప్రచారం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని సెప్టెంబర్ 25 నుండి ఈనెల 19 వరకు నిర్వహిస్తోందని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలోని ప్రజలందరికీ జీఎస్టీ రేట్ల తగ్గింపు వల్ల చేకూరే లబ్దిపై వివిధ కార్యక్రమాల ద్వారా వారికి అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. జీఎస్టీ తగ్గింపుతో మారే ధరలపై దుకాణదారులకు అవగాహన కల్గించి తగ్గిన ధరలతోనే వస్తు విక్రయం జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. సామాన్యులు వాడే నిత్యావసర వస్తువులు టూత్ పేస్ట్,బ్రష్, సబ్బులు,పాలు మొదలైన వాటిపై గతంలో ఉండే 12-18 శాతం జీఎస్టీ ప్రస్తుతం 5 శాతానికి కేంద్ర ప్రభుత్వం తగ్గించిందని కలెక్టర్ అన్నారు. తగ్గించిన జీఎస్టీ వల్ల ప్రజలకు ఆదాయం చేకూరుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.

వస్తు ఉత్పత్తిదారులకు సులభంగా జీఎస్టీ రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.చేనేత కార్మికుల సంక్షేమం కోసం జీఎస్టీని 5 శాతం చేయడం జరిగిందని తెలిపారు. సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా సంస్థల్లో అవగాహన కలిగించి, వారు కూడా స్వయం ప్రతిపత్తి కలిగి ఉండడానికి జీఎస్టీ తగ్గింపు అనేది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు.

ఈ కార్యక్రమంలో జీఎస్టీ శాఖ డిప్యూటీ కమిషనర్ మరియు నోడల్ ఆఫీసర్ డేవిడ్ అనిల్ కుమార్, పార్వతీపురం సర్కిల్ సహాయ కమిషనర్ జి.లక్ష్మీ, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి ఎం.వి. కరుణాకర్, జిల్లా చేనేత పరిశ్రమల శాఖ అధికారి ఎన్.వెంకటరమణ, జిల్లా కిరాణా మార్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు వాసుదేవ రాజు తదితరులు పాల్గొన్నారు.





# విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితిని విచారించిన జిల్లా కలెక్టర్

పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి: అనారోగ్యంతో బాధపడుతున్న విద్యార్థినులను జిల్లా కలెక్టర్ ఎన్.ప్రభాకర రెడ్డి శుక్రవారం స్వయంగా జిల్లా ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు.

జిల్లా ఆసుపత్రికి చికిత్స పొందుతున్న విద్యార్థులకు వైద్య సేవలు అందిస్తున్న విధానం, విద్యార్థుల ఆరోగ్యం పట్ల తీసుకుంటున్న చర్యలను ఒక్కొక్క విద్యార్థినిని జిల్లా కలెక్టర్ వ్యక్తిగతంగా కలుసుకుని విచారించారు. కురుపాం రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థినులు దసరా సెలవులకు ఇంటికి వెళ్లిన తర్వాత వారిలో పచ్చకామెర్ల లక్షణాలు ఉన్నట్లు వైద్య పరీక్షల ద్వారా గుర్తించడం జరిగిందని కలెక్టర్ అన్నారు.విద్యార్థినులందరికీ రక్త పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కురుపాం రెసిడెన్షియల్ స్కూల్ లో చదువుతున్న ప్రతి విద్యార్థినికి పరీక్షలు చేస్తున్నామన్నారు. స్వల్ప లక్షణాలు ఉన్న వారికీ జిల్లా ఆసుపత్రికి తీసుకువచ్చి, మెరుగైన వైద్య చికిత్స అందించడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. సుమారు 50 మంది విద్యార్థినులను గుర్తించడం జరిగిందని, ఇందులో 20 మంది పూర్తి స్థాయిలో కోలుకున్నారని కలెక్టర్ తెలిపారు. మిగిలిన విద్యార్థులు కూడా కోలుకుంటున్నారని, ఇద్దరు విద్యార్థినులను మెరుగైన చికిత్స కొరకు విశాఖపట్నం కె జి హెచ్ కి రిఫర్ చేయడం జరిగిందన్నారు. మిగిలిన విద్యార్థులు ఇంట్లో ఉన్నా లేదా హాస్టల్లో ఉన్నా వారికి ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడానికి, పర్యవేక్షించడానికి ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందన్నారు. సంఘటనకు సంబందించిన కారణాలను తెలుసు కోవడానికి ఒక రాపిడ్ రెస్పాన్స్ టీమ్ బృందాన్ని ఇప్పటికే ఘటనా స్థలానికి పంపడం జరిగిందన్నారు. ప్రస్తుతం దర్యాప్తు చేస్తున్నారని త్వరలోనే నివేదికలు వస్తాయన్నారు. ఎవరికైనా ఎటువంటి చిన్న ఆరోగ్య సమస్య ఉన్నా వెంటనే దగ్గరలో ఉన్న ఆసుపత్రికి వెళ్లేలా వారి తల్లిదండ్రులు తెలియజేయాలని కలెక్టర్ కోరారు.ఈ పర్యటనలో జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడీ, వైద్య ఆరోగ్య శాఖ సూపరింటెండెంట్ నాగ శివ జ్యోతి, డిసిహెచ్ఎస్ నాగభూషణం, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఆలూరు మండలంలోని అల్లావలి సాహెబ్ వారి ఉరుసు ఉత్సవం

**-అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పిలుపు**

**-టీడీపీ కార్యాలయంలో ఉరుసు ఉత్సవాల పోస్టర్ల ఆవిష్కరణ**

**-కుల, మతాలకతీతంగా ప్రార్థించే దేవుడు అల్లావలి సాహెబ్.. ఎమ్మెల్యే దగ్గుపాటి**

అనంతపురం ఎల్లో సింగం ప్రతినిధి:-
రాయలసీమలో ప్రసిద్ధి చెందిన హజరత్ సయ్యద్ అల్లావలి సాహెబ్ వారి ఉరుసు ఉత్సవంలో కులమతాలకతీతంగా పాల్గొనాలని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి పిలుపునిచ్చారు. అల్లావలి దర్గా కమిటీ సభ్యులు ఎమ్మెల్యే దగ్గుపాటిని అర్బన్ టీడీపీ కార్యాలయంలో కలిశారు. ఉరుసు ఉత్సవాల్లో పాల్గొనాలని ఆహ్వాన పత్రిక అందజేశారు. అనంతం ఆయన చేతుల మీదుగా ఉరుసుకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ కర్నూలు జిల్లా ఆలూరు సమీపంలోని గట్టుమల్లయ్య కొండ వద్ద వెలిసిన అల్లావలి సాహెబ్ దర్గా ఎంతో ప్రసిద్ధి చెందిందన్నారు. ఇక్కడ కుల, మతాలకు అతీతంగా వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు కొలుస్తుంటారన్నారు. భక్తుల కష్టాలు, కోర్కెలు తీర్చే స్వామి పూజలందుకుంటున్నారన్నారు. అల్లావలి సాహెబ్ ఉరుసు ఉత్సవాలకు రాయలసీమలోనే ఒ?క ప్రత్యేకత ఉందన్నారు. ఈనెల 19 నుంచి 22వరకు జరిగి ఈ ఉరుసు ఉత్సవాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని ఎమ్మెల్యే దగ్గుపాటి పిలుపునిచ్చారు. ఈనెల 19వ తేది ఆదివారం ఉదయం జెండానిషానితో ఉరుసు ఉత్సవాలు ఈనెల 19వ తేది ఆదివారం ఉదయం జెండానిషానితో ఉరుసు ఉత్సవాలు ప్రారంభమవుతాయని.. 20న గంధం, 21న ఉరుసు, 22న జియారత్ ఉంటుందని



దర్గా కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దర్గా అభివృద్ధి కమిటీ నిర్వాహకులు లింగమయ్య స్వామి, ప్రభాకర్, సూర్యనారాయణ, రసూల్ ఖాన్, పవన్ కుమార్, మల్లికార్జున, మున్నా, బోయ నాగ, లచ్చన్న, అనంతపురం అల్లావలి దర్గా బృందం తదితరులు పాల్గొన్నారు.

# నీట మునిగిన అరటి పంటను పరిశీలించిన ఎమ్మెల్యే





బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-
బొబ్బిలి మండలం కొత్తపెంట గ్రామంలో గురువారం వీచిన గాలి, వర్షం కారణం గా గ్రామంలో ఉన్న అరటి తోటలు పూర్తి గా ధ్వంసమయ్యాయి.రైతు చేతికి అం దివచ్చిన పంట నీట మునగడంతో రైతులు కన్నీటి పర్యంతమయ్యారు.ఈ విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే బేబినాయన శుక్రవారం వ్యవసాయశాఖ అధికారులను తీసుకునివెళ్ళి పంట నష్టాన్ని పరిశీలించారు.ఈ మేరకు ఎమ్మెల్యే బేబినాయన తో రైతులు మాట్లాడుతూ ప్రభుత్వం తమ కష్టాన్ని చూసి తగిన భరోసా కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని రైతులు కోరారు, దీనిపై సంబంధిత శాఖ పై అధికారుల తో మాట్లాడి రైతులకు న్యాయం జరిగే లా చూస్తానని ఎమ్మెల్యే బేబినాయన రైతులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్ర మంలో గ్రామ పెద్దలు, టీడీపీ నాయకు లు, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# గోవా గవర్నర్ పూసపాటి అశోక్ గజపతి రాజునుమర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే కోళ్ల



శృంగవరపుకోట ఎల్లో సింగం ప్రతినిధి
శృంగవరపుకోట నియోజకవర్గ శాసనసభ్యురాలు కోళ్ల లలిత కుమారి, శుక్రవారం గోవా గవర్నర్ పూసపాటి అశోక్ గజపతి రాజును విజయనగరం జిల్లా కేంద్రంలో గల ఆయన బంగ్లాలో మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా అశోక్ గజపతిరాజు మాట్లాడుతూ తనకు గవర్నర్ గా అవకాశం రావడం చాలా అదృష్టంగా భావిస్తున్నారని నాకు ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నెరవేరుస్తున్నానని అన్నారని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్య నిర్వహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాం ప్రసాద్,మరియు తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర సమక్షంలో

## టిడిపి సీనియర్ నాయకులు కోల మధుసూదనరావు జన్మదిన వేడుకలు





పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి:
వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కోల మధుసూదనరావు జన్మదిన వేడుకలు స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్వతిపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర సమక్షంలో ఘనంగా జరుపుకున్నారు. ముందుగా కేక్ కట్ చేసి ఎమ్మెల్యేకు తినిపించారు. తర్వాత ఎమ్మెల్యే కేక్ కట్ చేసి మధుసూదనరావుకి తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యేతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు మధుసూధనరావుకు శుభాకాంక్షలు తెలిపారు. ఇటువంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గొట్టాపు వెంకట నాయుడు, బార్నాల సీతారాం, గుంట్రెడ్డి రవికుమార్, రౌతు వేణుగోపాల నాయుడు, బోను దేవి చంద్రమౌళి, జాగాన రవిశంకర్, డాక్టర్ గరిమెళ్ళ భాను ప్రసాద్ తోపాటు పార్వతిపురం పట్టణం, మండలం, సీతానగరం బలిజిపేట మండలాల నాయకులు పాల్గొని మధుసూదనరావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# భక్త కనకదాసు విగ్రహానికి స్థలం పరిశీలన



హొళగుంద ఎల్లో సింగం న్యూస్
మండల కేంద్రమైన హొళగుంద కురువ కులానికి సంబంధించిన స్థలం లో కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు స్థలాలను కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు కురువ సంఘం నాయకులు పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్లర్తి, ఆదోని రోడ్ లో కనకదాస సర్కిల్ విగ్రహ ఏర్పాటు కొరకు స్థలాన్ని హొళగుంద మండల కేంద్రం నందు కురువల ఆరాధ్య దైవం కనక దాస విగ్రహం ప్రధాన కూడలి నందు ఆవిష్కరణ మరియు కురువలకు కమ్యూనిటీ హాల్ కొరకు నిధులు మంజూరుచెయిస్తానని వారు తెలిపారు ఈ కార్యక్రమం లోయం డి. హళ్లి సర్పంచ్ సుధాకర్ వందవాగిలి సర్పంచ్ శేసన్న, గజ్జహళ్లి టీడీపీ సీనియర్ నాయకుడు బొజ్జన్న, పూజారి రామలింగ, హొళగుంద టీడీపీ నాయకులు గదిలింగ మండల కురువ. సంగం. అధ్యక్షులు పంపపతి, మల్లికార్జున మంజు ముదియ పంపన్న తదితరులు పాల్గొన్నారు

# 4వ తేదీన ఆటో డ్రైవర్ సేవలో' పథకం

గుంటూరు, ఎల్లో సింగం ప్రతినిధి:
ఆటో డ్రైవర్ సేవలో పథకాన్ని ప్రభుత్వం ఈ నెల 4వ తేదీన శ్రీకారం చుడుతుందని జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ తెలిపారు. ఆటో డ్రైవర్ సేవలో పథకంపై శుక్రవారం సంబంధిత అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆటో డ్రైవర్లు, క్యాబ్ డ్రైవర్లు ఆదాయం తగ్గకుండా ఉండేందుకు ఒక్కో ఆటో డ్రైవర్‌కు ఏడాదికి రూ.15 వేలు ఆర్థిక సాయం అందిస్తుందన్నారు. ఈ పథకానికి అర్హులను ఇప్పటికే గుర్తించడం జరిగిందని చెప్పారు. రాష్ట్ర స్థాయిలో జరిగే కార్యక్రమానికి జిల్లా నుండి కొంత మంది హాజరు అవుతారని తెలిపారు. శాసన సభ నియోజక వర్గం స్థాయిలో సైతం కార్యక్రమాలను 4వ తేదీన ఏర్పాటు చేయాలని అన్నారు. స్థానిక శాసన సభ్యులు, ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని ఆయన చెప్పారు. రవాణా శాఖ ఉప కమిషనర్, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు నిర్వహణకు అవసరమగు అన్ని చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు.

# ప్రజలు అందించిన ప్రతి వినతిని పరిశీలించి పరిష్కారానికి కృషి చేస్తా..

## ప్రజాదర్బార్ లో ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-
ప్రజలు విన్నవించిన ప్రతి సమస్యను పరిశీలించి పరిష్కారానికి కృషి చేస్తానని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అన్నారు. శుక్రవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. ప్రజలు అందించిన వినతులను స్వీకరించి పరిశీలించి సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడారు. ఇళ్ల స్థలాలు, ఇల్లు, రేషన్ కార్డులు, పెన్షన్లు మంజూరు చేయాలని, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, భూ సమస్యలు పరిష్కరించాలని, తదితర సమస్యలపై వినతులు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర మాట్లాడుతూ వచ్చిన వినతులపై





సంబంధిత అధికారులకు తెలియజేసి పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందన్నారు.ప్రజా సమస్యలు పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందన్నారు.ప్రజా సమస్యలు పరిష్కరించడానికి ఆయా శాఖల అధికారులు కూడా సహకరించాలని సూచించారు. నియోజకవర్గ ప్రజలకు ఎటువంటి సమస్య ఎదురైనా నేను ముందుండి పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే హామీతో ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.

# అర్హులైన ప్రతి ఆటో, మాక్స్ కాబ్, మోటార్ క్యాబ్ ఓనర్స్, డ్రైవర్ కు ఆటో డ్రైవర్స్ సేవా పథకం

## నేడు జరగబోయే కార్యక్రమంపై ఎంపీడీవోలతో చర్చించిన ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-
ఆటో, మాక్స్ కాబ్, మోటార్ క్యాబ్ కలిగి , అన్ని పత్రాలు సక్రమంగా ఉన్న ప్రతి ఆటో డ్రైవర్, ఓనర్స్ కు ఆటో డ్రైవర్స్ సేవా పథకం అందించడం జరుగుతుందని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అన్నారు. శుక్రవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్వతీపురం, సీతానగరం, బలిజిపేట మండలాలకు సంబంధించిన ఎంపీడీవోలు, ఆయా మండలాల నాయకులతో శనివారం ఉదయం 9 గంటలకు పార్వతీపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జరగబోయే ఆటో డ్రైవర్స్ సేవా పథకం కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆటో డ్రైవర్లకు, కాబ్ డ్రైవర్లకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ఈ పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎంతో ప్రతిష్టాత్మంగా అమలు చేస్తున్నారని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ పథకం అందేలా చర్యలు చేపట్టాలని ఎంపీడీవోలను సూచించారు. శనివారం జరగబోయే కార్యక్రమానికి అర్హులైన వారంతా హాజరయ్యే విధంగా గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలు ప్రచార కార్యక్రమాన్ని చేపట్టాలని అన్నారు.



## టీటీడీ అడిషనల్ ఈఓ వెంకయ్యచౌదరికి ఎమ్మెల్యే దగ్గుపాటి పరామర్శ

- 4రోజుల క్రితం వెంకయ్య చౌదరి తండ్రి చలమయ్య మృతి
- బెల్లంకొండ వారిపాలెంలో చలమయ్యకు ఘనంగా నివాళులు

అనంతపురంఎల్లో సింగం న్యూస్
టీటీడీ జేఈఓ వెంకయ్యచౌదరిని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పరామర్శించారు. వెంకయ్య చౌదరి తండ్రి చిరుమామిళ్ల చలమయ్య చౌదరి సెప్టెంబర్ 29న అనారోగ్యంతో మృతి చెందారు. శనివారం ఎమ్మెల్యే దగ్గుపాటి పల్నాడు జిల్లా, మాచర్ల మండలం బెల్లంకొండవారి పాలెం గ్రామానికి వెళ్లారు. అక్కడ చలమయ్య చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళు లర్పించారు. అనంతరం వెంకయ్య చౌదరిని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. చలమయ్య మృతికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నానని తెలిపారు. జీవితాంతం విలువలతో, నమ్మిన దానికి కట్టుబడి ఉండి చలమయ్య అందరికీ స్ఫూర్తిగా నిలిచారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.





## ఎమ్మెల్యే బోనెల ఇంటి వద్ద ఘనంగా దసరా వేడుకలు...




బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-
పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర ఇంటి వద్ద గురువారం దసరా వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా కార్లకు, ప్రచార వాహనానికి, ఇతర ద్విచక్ర వాహనాలకు పూజ సామగ్రితో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ దుర్గాదేవి అందరిని ఆయురారోగ్యాలతో, సిరి సంపదలతో, సుఖసంతోషాలతో చూడాలని వేడుకున్నారు. ఈ పూజా కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు గుంట్రెడ్డి రవికుమార్,టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు పాల్గొన్నారు..



విజయనగరం  ఎల్లో సింగం న్యూస్
శ్రీ పైడితల్లి అమ్మవారి పండుగ మరియు విజయనగరం ఉత్సవాలు సజావుగా నిర్వహించుట కొరకు జిల్లా కలెక్టర్  మరియు జిల్లా ఎస్పీ గారితో సమావేశమై చర్చించిన పార్లమెంట్ సభ్యులు శ్రీ కలిశెట్టి అప్పలనాయుడు , స్థానిక శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు .  ఈ సందర్భంగా విజయనగరం ఎస్పీ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన శ్రీ %ూా.=%. దామోదర్  శుభాకాంక్షలు తెలిపారు.

# రోడ్లపై చెత్త వేస్తే జరిమానా

## -విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర

విజయవాడ,ఎల్లో సింగం న్యూస్
విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ యం ఆదేశాలతో రోడ్ల పైన చెత్త వేసిన వారికి, కార్పొరేషన్ నిబంధనలు ఉల్లంఘించిన వారికి ఈ శుక్రవారం నుండి నిర్వహించే మొబైల్ కోర్టులో 8వ అదనపు జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ గోలీ లెనిన్ బాబు, శుక్రవారం ఉదయం సర్కిల్-1 కార్యాలయం కలరా హాస్పిటల్, నందు సర్కిల్-1 పరిధిలోని శానిటరీ ఇన్స్పెక్టర్లు నమోదు చేసిన 3 కేసులపై




విచారణ జరిపి వారికి 630/- రూపాయలు జరిమానా విధించారు.

# రక్తం చిందించిన దేవరగట్టు బన్ని ఉత్సవం!

- అనాదిగా సాగుతున్న ఆచారం - ఈసారి మళ్లీ రక్తరంజితం
- ఇద్దరు మృతి... వందల మందికిపైగా గాయాలు
- రంగుకర్రల పోరాటం... శాంతి మార్గాన్ని విడిచిన భక్తి ఉత్సవం
- పోలీసుల భద్రతా చర్యలు విఫలం
- సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తానన్న తెదేపా నేత వైకుంఠం శివ జ్యోతి



హొళగుంద, అక్టోబర్ 3(ఎల్లో సింగం): కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గంలోని హొళగుంద మండలంలో ఆచారసాంప్రదాయాలతో జరిగే దేవరగట్టు బన్ని జైత్రయాత్ర ఈ ఏడాది మళ్లీ భక్తుల రక్తంతో చుక్కలు చిందించింది. అనాదిగా వస్తున్న మాళవిమల్లేశ్వర స్వామి బన్ని ఉత్సవాన్ని పురస్కరించుకొని జరిగిన ఈ సమరంలో నలుగురు మృతి చెందగా, 100 మందికిపైగా గాయాలయ్యాయి. ఇందులో 45 మందికి తీవ్ర గాయాలవ్వగా, ఎనిమిది మందిని కర్నూలుకు తరలించాల్సి వచ్చింది. మలమ్మ, మల్లయ్య ఉత్సవ మూర్తుల కళ్యాణోత్సవం అనంతరం జరిగిన ఈ ఉత్సవానికి రెండు లక్షల మందికిపైగా భక్తులు హాజరయ్యారు. రాత్రి 11 గంటల వరకూ కాలినడకన భక్తులు దేవరగట్టు చేరుకుంటుండగా, అర్ధరాత్రి స్వామివారి పల్లకీ ఊరేగింపు ప్రారంభమైంది. నెరణికి, తాండ, కొత్తపేట గ్రామాల భక్తులు రింగుకర్రలతో "దుర్రు గోబరక్" అంటూ నినదిస్తూ గట్టుపైకి ఎగబాకారు. ఉత్సవ మూర్తులను తమ గ్రామాలకు తీసుకెళ్లే హక్కు కోసం ప్రతిసారీ జరిగే రింగుకర్రల సమరం ఈసారి మరింత తీవ్రంగా మారింది. భక్తి ఉత్సాహంతో పాటు వ్యక్తిగత కక్షలు, మద్యం ప్రభావం, నియంత్రణ లోపం వంటి అంశాల వల్ల ఈ సమరం ఉక్కిరిబిక్కిరి చేసింది. కాగా, అధికారులు ముందస్తుగా మద్యం, నాటు సారా అరికట్టేందుకు చర్యలు తీసుకున్నా అవి విఫలమయ్యాయని భక్తులు ఆరోపించారు. సుమారు 800 మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేసినా, కర్రల సమరాన్ని కట్టడి చేయలేకపోయారు.

శ్రీ మాళవిమల్లేశ్వరుల కళ్యాణోత్సవం అనంతరం, ఉత్సవ మూర్తులను పల్లకిలో ఉంచి గిరిపై నుండి సింహాసన కట్ట వరకు ఊరేగించారు. అప్పటికే మణి, మల్లాసుర అనే రాక్షసులను సంహరించిన పుణ్యక్షేత్రంగా భక్తులు గణించే ఈ గుట్టపై భక్తులు ఒక్కసారిగా కర్రలతో తలపడడం ఆందోళనకరంగా మారింది. గిరిమల బసవరాజు, సమర నాగరాజు, సంపత్ వీరితో పాటు పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. భక్తుల తలలకు తీవ్ర గాయాలు కావడంతో వారిని దేవరగట్టులో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో ప్రథమ చికిత్స అనంతరం ఆలూరు, ఆదోని, కర్నూల్ ఆసుపత్రులకు తరలించారు. సమరం తాత్కాలికంగా ముగిసిన తర్వాత, స్వామివారి పల్లకీ పాదాల గట్టు, రాక్షసపడ మీదుగా జమ్మిచెట్టు వద్దకు చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడ గొరవయ్య తన తొడ నుంచి రక్తాన్ని సమర్పించినట్లు తిలకిస్తూ నైవేద్యం సమర్పణ జరిగింది.

ఈ సందర్భంగా ఆలయ ప్రధాన పూజారి గిరిమల్లయ్య స్వామి భవిష్యవాణిని (కన్నడలో) ప్రజల దృష్టికి తీసుకొచ్చారు. ఈ ఏడాది వర్షాలు ఎక్కువగా కురుస్తాయని, వరదలు, తుఫాన్లు ఉండొచ్చని తెలిపారు. పత్తి ధర రూ.7,200ల వరకు, జొన్న ధర రూ.3,400ల వరకు పెరుగుతాయని వివరించారు. ఆధ్యాత్మిక చైతన్యం, భక్తి పరవశంలో భాగంగా వినిపించిన ఈ భవిష్యవాణి భక్తులను ఆశ్చర్యానికి గురిచేసింది. మరోవైపు, మూడు ప్రధాన గ్రామాల భక్తులు దుర్రుగోబరక్ అంటూ రింగుకర్రలతో స్వామివారి పల్లకిని తమ ప్రాంతానికి తీసుకెళ్లేందుకు పోరాడటం అనంతరం, స్వామివారి పల్లకీను ఎదురు బసవన్న గుడికి చేరుస్తూ ఉత్సవాన్ని ముగించారు. ఈ సందర్భంగా బహుళ నినాదాలు, ధ్వజాల ఎగురవేతలతో దేవరగట్టు మళ్ళీ ఆధ్యాత్మికత, ఉద్రిక్తతలు కలిసిన వేదికగా మారింది. ఉత్సవాన్ని పురస్కరించుకుని, ఆలయ ప్రాంగణాన్నివిద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు. ప్రత్యేక పూజలు, వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య కళ్యాణోత్సవం ఘనంగా జరిగింది. అధికారులు, పంచాయతీ సిబ్బంది, పోలీసు విభాగాలు కలిసి ఉత్సవాన్ని నిర్వహించినప్పటికీ, కర్రల సమరం, గాయాలు, భద్రతా లోపాలు ఈ ఉత్సవంపై ముద్ర వేస్తున్నాయి. తద్వారా, దేవరగట్టు బన్ని ఉత్సవం ఈ ఏడాది కూడా భక్తితో పాటు రక్తంతో ముగిసింది. సంప్రదాయాలను గౌరవిస్తూ భద్రతా చర్యలు మరింత బలోపేతం కావాల్సిన అవసరం మరింత స్పష్టమైంది. ఈ అంశాన్ని సీఎం చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లి, రోడ్లు, నీటి సదుపాయాలు, శాశ్వత వసతుల కోసం చర్యలు తీసుకోవాలని తెదేపా నేత వైకుంఠం శివ జ్యోతి హామీ ఇచ్చారు.

## జిల్లాలో 9 శిశు సంరక్షణా కేంద్రాలు గుర్తింపు



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:- పార్వతీపురం మన్యం జిల్లాలో బాలల న్యాయ చట్టం 2015 ప్రకారం జిల్లాలో 9 శిశు సంరక్షణ కేంద్రాలను గుర్తించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఎన్. ప్రభాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం కలెక్టర్ ఛాంబర్లో శిశు సంరక్షణ కేంద్రాల నిర్వాహకులతో ఆయన మాట్లాడుతూ లోప పోషణ, రక్తహీనత కలగకుండా పిల్లలకు బలవర్ధకమైన ఆహారాన్ని అందించాలని సూచించారు. సంరక్షణ కేంద్రాలు ఎప్పుడు శుభ్రంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం గుర్తించి మంజూరు చేసిన అనుమతి పత్రాలను జిల్లా కలెక్టర్ నిర్వాహకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ పీడీ టి. కనక దుర్గ, జిల్లా మిషన్ కోఆర్డినేటర్ అనంతలక్ష్మి, జిల్లా బాలల సంరక్షణ అధికారి అల్లు సత్యనారాయణ, బాలల సంక్షేమ సమితి సభ్యులు చిట్టిబాబు, రక్షణ అధికారి ప్రసాద రావు, 9 శిశు సంరక్షణ కేంద్రాల నిర్వాహకులు పాల్గొన్నారు.

## గాంధీజీ, లాల్ బహదూర్ శాస్త్రి లకు ఎమ్మెల్యే నివాళులు.....



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:- ఒకవైపు దసరా పండుగ మనవైపు జాతిపిత గాంధీజీ, జై జవాన్.. జై కిసాన్ నినాదం ఇచ్చిన దివంగతమాజీ ప్రధాని లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి దేశ ప్రజలకు మరువలేని జ్ఞాపకాలని ఎమ్మెల్యే విజయ్ చంద్ర అన్నారు. గురువారం తెలుగుదేశం పార్టీ కార్యాలయ వద్ద గాంధీజీ, లాల్ బహుదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అహింస ద్వారా శాంతిని నెలకొల్పి స్వాతంత్ర్యాన్ని సాధించిన గాంధీ మహాత్ముడు ప్రపంచానికే గొప్ప సందేశాన్ని ఇచ్చారని అన్నారు. ఆయన నడిచిన బాట ప్రతి ఒక్కరికి ఆదర్శనీయమని పేర్కొన్నారు. జై జవాన్ జై కిసాన్ అంటూ దేశానికి సైనికుడు రైతు అత్యంత ప్రధానమైన వారిని వారి సేవలను ప్రతి ఒక్కరూ గుర్తించుకోవాలని సూచించిన లాల్ బహుదూర్ శాస్త్రి సేవలు రేపటి తరానికి తెలియజేయవలసిన బాధ్యత అందరిపైఉందన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు దసరా శుభాకాంక్షలు ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

## తిరుపతి రూరల్ మండలం పరిధిలోని కుప్ప చంద్రపేటలో భూసమస్య పరిష్కార వేదిక



తిరుపతి అక్టోబర్ 3(ఎల్లో సింగం) భూ సమస్య పరిష్కార వేదిక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే, పులివర్తి నాని ఎమ్మెల్యే మహిళలు హారతులు పట్టి తిలకం దిద్ది ఘన స్వాగతం పలికిన ఆర్డీవో రామ్మోహన్ సర్పంచ్ కుటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పులివర్తి నాని ఆర్డిఓ రామ్మోహన్ ఉప్పు చంద్ర పేటలో ఎన్నో సంవత్సరాలుగా ఉన్న రైతులు సమస్యలను పరిష్కారానికి చొరవ చూపిన ఎమ్మెల్యే పులివర్తి నాని యువగలం పాదయాత్ర లో కుప్పు చంద్రపేటలో భూ సమస్యను మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకువెళ్లిన ఎమ్మెల్యే పులివర్తి నాని , రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి కుపు చంద్రపేటలో తక్షణమే స్పందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భూ సమస్యను త్వరలోనే పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ కు ఆదేశాలు జారీ చేసారు అతి త్వరలో కుప్పు చంద్ర పేట భూ సమస్యలు పరిష్కారం అవుతుంది అని ప్రజలకు తెలిపిన పులివర్తి నాని ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ అధికారులు స్థానిక సర్పంచ్ కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## ప్రతిష్టాత్మకంగా శనివారం ఆటో డ్రైవర్ సేవలో పధకాన్ని అమలు

గుంటూరు, ఎల్లో సింగం ప్రతినిధి:- రాష్ట్ర ప్రభుత్వం ఆటోవాలాలకు అండగా ఉండెందుకు ప్రతిష్టాత్మకంగా శనివారం ఆటో డ్రైవర్ సేవలో పధకాన్ని అమలు చేయనున్నదని, రాష్ట్ర కార్యక్రమం ప్రకాశం బ్యారేజి వద్ద జరగనున్నదని, జిల్లా స్థాయి కార్యక్రమంలో భాగంగా అర్బన్ పరిధిలో రెవెన్యూ కళ్యాణ మండపంలో జరుగుతుందని, అర్హులైన డ్రైవర్లు యూనిఫారంతో ఉదయం 9 గంటలకు హాజరు కావాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఆటో డ్రైవర్ సేవలో పథకం ద్వారా డ్రైవర్లకు ఏడాదికి ఒక్కసారి రూ.15 వేలు ఆర్థిక సహాయం అందిచడానికి చేపట్టిన ఈ రాష్ట్ర స్థాయి కార్యక్రమంకు హాజరయ్యే డ్రైవర్లకు సమాచారం అందించడం జరిగిందని,

# చిత్తూరు, కుప్పంలో కేంద్రీయ విద్యాలయాలకు కేంద్ర ఆమోదం

- ఏపీ సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ చొరవ ఎనలేనిది
- ఎంపీ, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్ సమన్వయంతోనే కేంద్రీయ విద్యాలయాలను సాధించగలిగాం
- ప్రధాని నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలియజేసిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు

**చిత్తూరు అక్టోబర్ 3(ఎల్లో సింగం)**
రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు చొరవ.ఎంపీ, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్ సమన్వయంతో పనిచేయడం వల్లే కేంద్రీయ విద్యాలయాలను సాధించగలిగామనీ చెప్పారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు.దీంతో జిల్లా వాసుల కల నెరవేరిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తిని, ఎంపీ, ఎమ్మెల్యేల విన్నపాలను మన్నించిన కేంద్ర ప్రభుత్వానికి తాను కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.

**విజయదశమి కానుకగా**
చిత్తూరు, కుప్పంకు కేంద్రీయ విద్యాలయాలు మంజూరు చేస్తూ.. కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం పై గురువారం చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు ఓ ప్రకటనలో హర్ష వ్యక్తం చేశారు. సమిష్టి కృషితోనే ఇది సాధ్యమైందన్నారు. మరీ ముఖ్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు చూపిన చొరవ ఎనలేనిదని కొనియాడారు. అదే సమయంలో చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ నిత్య పర్యవేక్షణ, చిత్తూరు ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్ కార్యసాధన, పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి, జీడి నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ థామస్, పూతలపట్టు ఎమ్మెల్యే మురళీ మోహన్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ అందించిన సహకారం మరువలేనిది అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలతో తాను పలుమార్లు చిత్తూరు జిల్లాకు సంబంధించి,కేంద్రీయ విద్యాలయాలను మంజూరు చేయాలని కోరుతూ కేంద్ర విద్యా శాఖ మంత్రి, విద్యా శాఖ కమీషనర్లకు వినతులు సమర్పించినట్లు ఎంపీ దగ్గుమళ్ళ గుర్తు చేశారు.

**స్పందించిన ఎన్డీఏ సర్కార్.**
చిత్తూరు, కుప్పంలో కేంద్రీయ విద్యాలయాలకు ఆమోద ముద్ర వేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఎన్డీఏ సర్కార్ కట్టుబడి ఉందని, తెలియజేయడానికి ఇదో నిదర్శనం అని, ఇందుకు సహకరించిన ప్రధాని నరేంద్ర మోడీకి చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు మరోసారి కృతజ్ఞతలు తెలియజేశారు.



# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలి

- రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల
- పాల్వంచ మండలం లో కాంగ్రెస్ నాయకుల విస్తృత పర్యటన





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం**
పాల్వంచ టౌన్.స్థానిక సంస్థలకు త్వరలో జరగనున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన అభ్యర్థులను గెలిపించాలని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాస రావు అన్నారు పాల్వంచ మండలం పరిధి లోని పలు గ్రామాల్లో శుక్రవారం కొత్వాలతో పాటు కాంగ్రెస్ నాయకులు విస్తృతంగా పర్యటించారు.మండలం పరిధిలోని దంతెల బోర, ఎస్సీకాలనీ,సంగెం, నారాయణరావు పేట, నాగారం, రంగాపురం, నాగారం కాలనీ,జగన్నాథ పురం, తోగ్గుడెం,తదితర గ్రామాల్లో పర్యటించిన సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అధికారం లో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నదన్నారు. గ్రామాల్లో ఉన్న కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటున్నారని స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బరిపటి వాసుదేవరావు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జాలె జానకి రెడ్డి,మాజీ జడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న,పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న,పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, ఆర్టిఏ మెంబెర్ బాదర్ల జోషి,కాంగ్రెస్ నాయకులు ఎస్ వి ఆర్ కె ఆచార్యులు,ఉండేటి శాంతి వర్ధన్,ధర్మసోత్ ఉపేందర్ నాయక్,డిష్ నాగేశ్వర రావు, బండి నాగరాజు,తోడోజు బ్రహ్మాచారి, ధర్మసోత్ రాములు,బానోత్ బాలాజీ, మెంటం రాము,తెల్లం మల్లేష్, మల్లయ్య, కొర్రయ్య, కోలేటి రాంబాబు, మక్బూల్, శ్రీలత రెడ్డి, కన్నయ్య, గంగుల వెంకటేశ్వర్ రెడ్డి,మంచ్య,పర్వ సురేందర్ రెడ్డి,దేవా,హతిరాం భూక్య ప్రసాద్, సమ్మయ్య, కొండం పుల్లయ్య, మాలోతునందనాయక్, బండపల్లి వెంకటనారాయణ, కృష్ణారెడ్డి, బాదర్ల నాగేశ్వరరావు, కీసర రామ్మూర్తి, భూక్య గిరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు జీఎస్టీ గురించి అవగాహన ర్యాలీ నిర్వహించిన

## మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ

**తిరుపతి అక్టోబర్ 3 (ఎల్లో సింగం)**
ఆంధ్రప్రదేశ్ గ్రీన్ ట్యూషన్ కార్పొరేషన్ చైర్మన్ తిరుపతి మాజీ ఎమ్మెల్యే మన్నూరు సుగుణమ్మ ఆధ్వర్యంలో తిరుపతి పంచ మొక్క ఆంజనేయ స్వామి విగ్రహం వద్ద నుండి గాంధీ రోడ్డు మీదుగా ర్యాలీ గా వెళుతూ జివిస్టి గురించి ప్రజలకు అవగాహన తెలిపే కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా సుగుణమ్మ మరియు టీటీడీ బోర్డు సభ్యురాలు పనబాక లక్ష్మి మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ పరిగెడుతూ ఉంది అనేదానికి మన ఏపీలోనే డబుల్ బెనిఫిట్స్ ప్రజలందరూ కూడా పొందుతున్నారు దానిలో భాగంగా సూపర్ సిక్స్ అండ్ జివిస్టి ఈ రెండు కూడా ఈరోజు సూపర్ సిక్స్ బెనిఫిట్స్ వాటి బెనిఫిట్స్ ని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రజలు పొందుతున్నారు దాంట్లో ఎలాంటి సందేహం లేదు మరి ఈ రెండు కూడా పేద మధ్య తరగతి వర్గాల వారికి సూపర్ గిఫ్ట్ గా ఎన్డీఏ ప్రభుత్వం జీఎస్టీ ప్రకటించింది సూపర్ సిక్స్ మనం ఇదివరకు ప్రజలకు తీసుకెళ్లడం జరిగింది ఆరు వారాలని ప్రజలకు చెరువు చేయడం ద్వారా ఈరోజు ప్రజలంతా కూడా ఎంతో సంతోషం తో ఉండటం జరుగుతుంది నిన్నటి రోజున మనం చూసాం మేఘ డీఎస్సీ అద్భుతంగా ఎంత విజయవంతం అయ్యిందో వాళ్లంతా కూడా ఈరోజు ఎంత సంతోషంతో ఉన్నారో నిన్న మెగా డీఎస్సీ నియామక పత్రాలని అందించినటువంటి సభను మనం అంతా కూడా చూసాం కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ నిర్మల సీతారామన్ ప్రకటించిన అంటూ వంటి జీఎస్టీ విధానం కూడా ప్రతి కుటుంబానికి 15,000 వేల రూపాయల వరకు ఆదా ఉంటుందని లెక్కలు వేయడం జరిగింది ఈ విషయాలన్నీ కూడా రేపటి నుంచి 15 రోజులు పాటు ప్రతి రోజు ప్రజల్లోకి తీసుకొని వెళ్ళాలి ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి విద్యాశాఖ మంత్రి తెలపడంతో ఈ కార్యక్రమాన్ని చేయడం జరిగింది ఈ రోజున జీఎస్టీ తగ్గించడం ద్వారా ప్రజలకు మరి ఈరోజు ప్రపంచ వ్యాప్తంగా రాదు మనదేశంలోని ఈ విధమైనటువంటి సమస్యను తీసుకొని ప్రతి ఒక్కరు కూడా ఆర్థికంగా వెసులుబాటు కల్పించాలని కొనుగోలు




పెరుగుతుంది కొనుగోలు ద్వారా మరియు అమ్మకాలు పెరుగుతాయి అమ్మకాలు కూడా ప్రొటెక్షన్ కూడా జరుగుతుంది ఈ విధంగా ఈ విధమైనటువంటి ఈ రోజున ప్రభుత్వం ప్రధానమంత్రి మోడీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ తీసుకున్న నిర్ణయం జీఎస్టీ తగ్గించడం ద్వారా ప్రజలకు ఈరోజు ప్రపంచ వ్యాప్తంగా మన దేశంలోని ప్రతి ఒక్కరూ ఆర్థికంగా వెసులుబాటు కల్పించాలని దాని ద్వారా కొనుగోలు పెరుగుతుంది కొనుగోలు ద్వారా అమ్మకాలు పెరుగుతాయి అమ్మకాల ద్వారా ప్రొడక్షన్ కూడా పెరుగుతుంది ఈ విధమైనటువంటి నిర్ణయానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ధన్యవాదములు తెలుపుతున్నాము ఈ కార్యక్రమానికి రాష్ట్ర క్లస్టర్ యూనిట్ మహిళ యువత అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఇన్చార్జిల్లో బూత్ కన్వీనర్లు ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## పెట్టుబడులు తగ్గాలి - లాభదాయకత పెరగాలి



**గుంటూరు, (ఎల్లో సింగం)**
వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాల్లో పెట్టుబడులు తగ్గాలని, రైతులకు లాభదాయకత పెరగాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రాథమిక రంగాల శాఖలతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాథమిక రంగాల శాఖలు నూతన ఆవిష్కరణలు దిశగా అడుగులు వేస్తూ వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాల్లో లాభదాయకత పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రాథమిక రంగాల్లో ప్రతి అంశాన్ని విశ్లేషణాత్మకంగా పరిశీలించాలని సూచించారు. ఏ అంశాన్ని సాధారణంగా తీసుకోరాదని, భవిష్యత్తులో అవసరాలను ముందుగా గుర్తించాలని స్పష్టం చేశారు. శాఖలకు సంబంధించి సమయానుసారం పురోగతి తెలియజేయాలని ఆదేశించారు. పంటల విధానం (క్రాప్ పాటర్న్) మ్యాపింగ్ ను తయారు చేయాలని ఆదేశించారు. ఉత్తమ విధానాలను డాక్యుమెంట్ చేయాలని అన్నారు. స్థూల విలువ ఆధారిత పెంపుకు అవకాశాలు పెంపుదలకు కృషి చేయాలని ఆదేశించారు.వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ అయితా నాగేశ్వర రావు మాట్లాడుతూ వ్యవసాయ శాఖకు 43 సూచికలు ఉన్నాయన్నారు. రైతు సేవా కేంద్రాల స్థాయిలో లక్ష్యాలను నిర్దేశించడం జరిగిందన్నారు. వ్యవసాయ ఉత్పాదకత, విస్తరణ రంగాల్లో అధిక దృష్టి సారించడం జరిగిందన్నారు. ప్రతి పంట వారిగా ఉన్న సమస్యలను గుర్తించడం జరిగిందని చెప్పారు. ప్రస్తుత ఏడాది శత శాతం లక్ష్యాలు సాధించే దిశగా చర్యలు చేపట్టామని వివరించారు. రైతులు మొక్క జొన్న, మినప పంటలకు మారుతున్నారని చెప్పారు.

# గత 15నెలలుగా గాంధీజీ కలలు కన్న రాజ్యాన్ని చూస్తున్నాం..

## ఎమ్మెల్యే దగ్గుపాటి

- అనంతపురం నగరంలో ఘనంగా గాంధీజీ 156వ జయంతి వేడుకలు
- గాంధీ విగ్రహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే దగ్గుపాటి,ఎంపీ పార్థసారథి, వెంకటశివుడు యాదవ్
- గత ఐదేళ్లలో అరాచక, దౌర్జన్య పాలన సాగింది.. ఎమ్మెల్యే దగ్గుపాటి
-శాంతి మార్గంలో దేశానికి స్వాతంత్రం తెచ్చిన మహానీయుడు గాంధీజీ.. ఎంపీ పార్థసారథి
-గాంధీజీ స్ఫూర్తితో ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు పాలన.. వెంకటశివుడు యాదవ్




అనంతపురం ఎల్లో సింగం

గత 15 నెలలుగా గాంధీజీ కలలు కన్న రాజ్యాన్ని మనం చూస్తున్నామని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అనంతపురం నగరంలో మహాత్మా గాంధీజీ 156వ జయంతి వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. ఓల్డ్ టౌన్ లోని గాంధీజీ విగ్రహం వద్ద జరిగిన వేడుకల్లో హిందూపురం ఎంపీ పార్థసారథి, టిడిపి జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్, అధికారులు, టిడిపి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ అహింసా మార్గంలో ఏదైనా సాధించవచ్చని గాంధీజీ నిరూపించారన్నారు. ఏకంగా బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించి స్వాతంత్రాన్ని తీసుకొచ్చారన్నారు. గాంధీజీ జయంతి అంటే దేశానికి ఒక పండుగ అని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. గత ఐదేళ్లలో అరాచక, దౌర్జన్య పాలన సాగిందన్నారు. ఇప్పుడు 15 నెలలుగా శాంతియుత స్వేచ్ఛాయిత పాలన అంటే ఏంటో ముఖ్యమంత్రి చంద్రబాబు చూపిస్తున్నారన్నారు. ప్రధాని మోదీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో దేశం అభివృద్ధి దిశగా పయనిస్తోందని.. 2047కి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రపంచంలోనే అగ్రగామిగా నిలుస్తోందన్నారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గ ప్రజలకు ఆయన గాంధీ జయంతి, విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. మరోవైపు ఎంపీ పార్థసారథి మాట్లాడుతూ శాంతియుత మార్గంలో దేశానికి స్వాతంత్రం తెచ్చిన మహనీయుడు గాంధీజీ అన్నారు. ప్రపంచంలోనే మన దేశం మూడవ అతిపెద్ద ఆర్థిక దేశంగా విరాజిల్లుతోందన్నారు. గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం దిశగా ఎన్డీఏ పాలన సాగుతోందని చెప్పారు. జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్ మాట్లాడుతూ గాంధీజీ స్ఫూర్తితో ప్రధానమంత్రి, సీఎం చంద్రబాబు పాలన సాగిస్తున్నారన్నారు. వారి ఆధ్వర్యంలో దేశం, రాష్ట్ర అభివృద్ధి దిశగా పయనిస్తోందని అన్నారు..

# అంగరంగ వైభవముగా

## శ్రీ మహిషాసురమర్దిని గ్రామోత్సవం

తిరుపతి జిల్లా సూళ్లూరుపేట ఎల్లో సింగం

పట్టణం లో వెలసి ఉన్న శ్రీ చెంగాళమ్మ పరమేశ్వరి ఆలయం లో జరుగుతున్న శరన్నవరాత్రి మహొత్సవాలలో భాగంగా గురువారం చివరి రోజున మహిషాసురమర్దని అలంకార గ్రామోత్సవం అంగరంగ వైభవముగా నిర్వహించారు, ఈ సందర్భముగా సూళ్లూరుపేట శాసనసభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ దంపతులు,మాజీ ఎంపీ నెలవల సుబ్రమణ్యం దంపతులు ముందుగా స్వర్ణశోభిత అలంకారం లో ఉన్న చెంగాళమ్మ



ను దర్శించి పూజలు చేశారు,అనంతరం వారికి ఆలయ సహాయక కమీషనర్ ప్రసన్న లక్ష్మి ఆలయ మర్యాదలు అందించారు, ఈ వేడుకల్లో భాగంగా మహిశాసురమర్దిని అలంకార గ్రామోత్సవాన్ని అంగరంగ వైభవముగా నిర్వహించారు,పట్టణ పురవీధుల్లోసాగిన గ్రామోత్సవాన్ని పట్టణ ప్రజలు దర్శించి పూజలు చేశారు. కార్యక్రమం లో ఎ ఎం సి చైర్మన్ ఆకుతోట రమేష్ పుర ప్రజలు నాయకులు తదితరులు హాజరు కావడం జరిగినది.

# రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న

## రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎలో సింగం

ఖమ్మం : రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కల్లూరు మండలం లోని నారాయణపురంలో నూతనంగా నిర్మించిన గృహానికి గృహప్రవేశం చేసిన సందర్భంగా జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు కలిసి శుభాకాంక్షలు, దసరా శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి,అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి,తుంబూరు దయాకర్ రెడ్డి లను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జాలే జానకి రెడ్డి,పాల్వంచ మాజీ జడ్పిటిసి ఎర్రంశెట్టి ముత్తయ్య,పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న,కాంగ్రెస్ నాయకులు ఎస్ వి ఆర్ కె ఆచార్యులు,ఉండేటి శాంతి వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



# కొత్తగూడెం సింగరేణి ప్రధాన ఆసుపత్రిలో

## “ స్పెషల్ క్యాంపైన్ 5.0” కార్యక్రమం.




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం సింగరేణి మెయిన్ ఆసుపత్రి నందు కేంద్ర ప్రభుత్వ మరియు మినిస్ట్రీ ఆఫ్ కోల్ ఆదేశాల మేరకు మరియు సంస్థ చైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ . బలరామ్, ఐఆర్ఎస్ సూచనల మేరకు అక్టోబర్ 2 వ తేదీ నుండి అక్టోబర్ 31 వ తేదీ వరకు జరిగే “ స్పెషల్ క్యాంపెయిన్ 5.%ా%” కార్యక్రమం లో భాగముగా ఈ రోజు తేదీ 03.10.2025 శుక్రవారం నాడు పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఈ సందర్భం గా ఈ కార్యక్రమ నోడల్ ఆఫీసర్ మరియు జిఎం ( ఐ అండ్ పిఎం) ఎం.శ్రీహరి మాట్లాడుతూ సింగరేణి వ్యాప్తంగా ఈ స్పెషల్ క్యాంపెయిన్ 5.%ా% ను అక్టోబర్ 2 నుండి అక్టోబర్ 31 వరకు నెలరోజుల పాటు జరుపుకుంటున్నామని, ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం , సింగరేణి వివిధ యూనిట్లలో పరిశుభ్రత, స్థల సృష్టి, సుందరీకరణ, ఇ-వ్యర్థాల తొలగించాలని మరియు ప్రతి ఉద్యోగి తన పనిస్థలాన్ని, పరిసరాలను పరిశుభ్రంగా, ఆకర్షణీయంగా మార్చడానికి బాధ్యత వహించాలి అక్టోబర్ 2 నుండి అక్టోబర్ 31 వరకు నెలరోజుల పాటు జరుపుకుంటున్నామని, ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం , సింగరేణి వివిధ యూనిట్లలో పరిశుభ్రత, స్థల సృష్టి, సుందరీకరణ, ఇ-వ్యర్థాల తొలగించాలని మరియు ప్రతి ఉద్యోగి తన పనిస్థలాన్ని, పరిసరాలను పరిశుభ్రంగా, ఆకర్షణీయంగా మార్చడానికి బాధ్యత వహించాలి అని, ఈ విధంగా సింగరేణి ఇతర పబ్లిక్ సెక్టార్ యూనిట్లకు ఆదర్శంగా నిలవాలని కోరారు.ఎసిఎంఓ ఎం. ఉష మాట్లాడుతూ ఆసుపత్రిలో ఈ కార్యక్రమ నిర్వహణ ద్వారా పరిశుభ్రత, సుందరీకరణ, ఇ-వ్యర్థాల నిర్వహణ వంటి చర్యల వల్ల రోగులకు మెరుగైన ఆరోగ్య వాతావరణం లభిస్తుంది. ఉద్యోగుల భాగస్వామ్యం ఈ ప్రచారం విజయానికి మూలం అవుతుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిఎం ( ఐ అండ్ పీఎం) ఎం .శ్రీహరి, ఎసిఎంఓ శ్రీమతి ఎం .ఉష, గుర్తింపు సంఘం( ఎఐటియుసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్వి రమణమూర్తి , ప్రాథినిధ్య సంఘం (ఐఎన్ టి యు సి) వైస్ ప్రెసిడెంట్ పితాంబర రావు , ఆసుపత్రి వైద్యులు, పారామెడికల్ సిబ్బంది, ఇతర ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# అక్టోబర్ 4న ప్రపంచ జంతు దినోత్సవం

గుంటూరు, ఎలో సింగం

ప్రపంచ జంతు దినోత్సవంను శనివారం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. దేశ జంతు సంక్షేమ బోర్డు సభ్యులు డా.గిరీష్ షా లేఖ రాశారని చెప్పారు. ప్రతి సంవత్సరం అక్టోబర్ 4న, జంతువుల పట్ల కరుణ గురించి అవగాహన కల్పించడానికి, వాటి హక్కులను కాపాడుకోవడానికి, మానవులు మరియు అన్ని జీవుల మధ్య సహజీవన సూత్రాన్ని పునరుద్ధాటించడానికి ప్రపంచ జంతు దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతుందన్నారు. అహింస, శాంతి , పర్యావరణ సామరస్య విలువలకు ప్రేరణగా నిలుస్తుందన్నారు. జంతువుల పట్ల గౌరవంతో అన్ని కబేళాలు, గుడ్ల మార్కెట్లు చేపల మార్కెట్లను మూసివేయాలని కోరారు. పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ సంస్థలలో కరుణ ప్రాముఖ్యత, క్రూరత్వాన్ని నివారించడం, జంతువుల పర్యావరణ పాత్ర గురించి అవగాహన కార్యక్రమాలను ప్రోత్సహించాలని చెప్పారు.

# పంటల నష్టాన్ని ప్రాథమికంగా అంచనా వేయాలని ఆదేశించిన మంత్రి అచ్చెన్నాయుడు

## వ్యవసాయ, హార్టికల్చర్ ఉన్నతాధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

## ఉత్తరాంధ్ర, కోస్తా జిల్లాల ఉన్నతాధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచన



**అమరావతి, ఎల్లో సింగం (ప్రతినిధి):** ఒడిశా రాష్ట్రంలోని గోపాల్‌పూర్ సమీపంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం ప్రభావంతో ఉత్తరాంధ్ర, కోస్తా జిల్లాల్లో విస్తృతంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు శుక్రవారం వ్యవసాయ, హార్టికల్చర్ ఉన్నతాధికారులతో అత్యవసర టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా పంటలు దెబ్బతినే అవకాశం ఉందని, వ్యవసాయ మరియు హార్టికల్చర్ అధికారులు తక్షణమే ఫీల్డ్‌లోకి దిగి పంటల నష్టాన్ని ప్రాథమికంగా అంచనా వేయాలని ఆదేశించారు. అవసరమైతే ఇతర జిల్లాల సిబ్బందిని కూడా ఉత్తరాంధ్ర, కోస్తా జిల్లాలకు తరలించి పంటల అంచనాలు వేయడంలో, రైతులకు సహాయం చేయడంలో వినియోగించుకోవాలని స్పష్టం చేశారు. వాయుగుండం ప్రభావం తగ్గిన తరువాత ఆకస్మిక వరదలు వచ్చే అవకాశం ఉందని అధికారులు, సిబ్బంది మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలపై స్పష్టమైన సూచనలు అందించాలంటూ వ్యవసాయ శాఖ అధికారులకు దిశానిర్దేశం చేశారు. కాల్వలు, చెరువులకు గండ్లు పడకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ జరపాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ఏ పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు రెవెన్యూ, విద్యుత్, పోలీస్, ఇరిగేషన్ శాఖలతో సమన్వయంగా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. రైతులు నష్టపోకుండా ప్రతి ఒక్క అధికారి కట్టుదిట్టమైన పర్యవేక్షణతో పనిచేయాలని మంత్రి సూచించారు. ప్రభుత్వం రైతుల పక్కన నిలబడి ఉంది. వాయుగుండం, వర్షాల ప్రభావం ఎంతటి సవాళ్లను విసిరినా, అధికారులు క్షేత్రస్థాయిలో జాగ్రత్తలు తీసుకుని రైతులకు అండగా నిలవాలని మంత్రి పేర్కొన్నారు.

**భారీ వర్షాలు – వరద పరిస్థితులపై ఆరా**

ఒడిసా, ఉత్తరాంధ్ర, కోస్తా జిల్లాలలో కురుస్తున్న భారీ వర్షాలతో నాగావళి, వంశధార నదులు ఉప్పొంగుతున్న నేపథ్యంలో మంత్రి అచ్చెన్నాయుడు శ్రీకాకుళం, విజయనగరం, మన్యం జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో ఫోన్ ద్వారా ప్రస్తుత పరిస్థితిని తెలుసుకున్నారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని, ప్రాణనష్టం జరగకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని మంత్రి అచ్చెన్న అధికారులను ఆదేశించారు. జిల్లాల్లో కంట్రోల్ రూములు 24/7 ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వరద సహాయక చర్యల్లో %చీణ=ఖీ, ూణ=ఖీ%, పోలీసు, ఫైర్ సిబ్బంది సమర్థంగా, వేగంగా స్పందించాలని మంత్రి స్పష్టం చేశారు. వంశధార, నాగావళి నదుల తీర ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు ఎప్పటికప్పుడు హెచ్చరిక సందేశాలు పంపాలని అధికారులను ఆదేశించారు. టోల్ ఫ్రీ నెంబర్లు 112, 1070, 1800 425 0101 ద్వారా సమాచారం పొందవచ్చని మంత్రి తెలిపారు.

# డీసీసీబీ ప్రభుత్వ స్థలం.. మీ సొంత జాగీర్ కాదు

**- అహంకారం వద్దు. హుందాగా ప్రవర్తించండి**

**- కార్యకర్తల కోసమే పని చేస్తా.. రాజకీయాలులో రాజీ పడేది లేదు**

**- డీసీసీబీ చైర్మన్ కిమిడి నాగార్జున**



**విజయనగరం, ఎల్లో సింగం (ప్రతినిధి):** డీసీసీబీ వారి సొంత జాగిరా? ఏమిటీ అహంకార ధోరణి పైడిమాంబ సిరిమోనోత్సవ కార్యక్రమం ను డీసీసీబీ నుంచి విక్షిస్తామని శాసన మండలి లో ప్రతి పక్ష నేత, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ రెండు జిల్లాలు అధికారులకి లేఖ పంపారాని.. ఇది ఎలా సాధ్యంని డీసీసీబీ చైర్మన్ కిమిడి నాగార్జున ప్రశ్నించారు. శుక్రవారం డీసీసీబీ కార్యాలయంలో నాగార్జున విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ ఇలాంటి విషయం లో ప్రెష్మీట్ నిర్వహించడం పట్ల విచారం వ్యక్తం చేశారు. ఎవరిని అడిగి ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ డీసీసీబీలో ఏర్పాటులు చేయమని కోరుతున్నారన్న విషయం ఆశ్చర్యం కలుగుతున్నదన్నారు. డీసీసీబీ అనేది ప్రభుత్వ రంగ సంస్థ అనే విషయం బొత్స మరచి పోయారా.. అని ప్రశ్నించారు. శాసన మండలిలో బొత్స సత్యనారాయణ వ్యవస్థలు గురించి, పలు విషయాలు పై మాట్లాడుతున్నారని, విజయనగరం డీసీసీబీ విషయం గురించి వచ్చినప్పుడు ఆయ కు డీసీసీబి ప్రైవేట్ స్థలం కాదు, ప్రభుత్వ స్థలం అనే విషయం మరిచిరా అంటూ నాగార్జున ప్రశ్నిం చారు. డీసీసీబీ చైర్మన్ గా తాను, డీసీఎంఎస్ చైర్మన్ గా గోంప కృష్ణ గారు, జిల్లాలో 94 ప్రాథమిక సహకార సంఘాలు అధ్యక్షులు, అదే విధంగా డీసీసీబీ అధికారులు అంతా పైడిమాంబ సిరిమనోత్సవాన్ని డీసీసీబీ నుంచి వీక్షించాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. డీసీసీబీ ప్రస్తుతం కూటమి ఆధ్వర్యంలో ఉందని, ఈ విషయం ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ మరచి పోయారా అంటూ ధ్వజమేత్తారు.ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ అహంకార ధోరణి తో కాకుండా, ఈ విషయంను రాజకీయం చేయకుండా, హుందాగా వ్యహరించాలని డీసీసీబీ చైర్మన్ నాగార్జున సూచించారు. గ్రామ స్థాయిలో కార్యకర్తలును తీవ్ర ఇబ్బందులుకు గురి చేశారుని అన్నారు. గత వైసిపి పాలనలో టిడిపి కార్యకర్తలు అనే నేపంతోఫీల్డ్ అసిస్టెంట్లు, VOA లను, అవుట్సోర్సింగ్ ఉద్యోగులను అక్రమంగా తొలిగించారు. అర్హులు అయినా టిడిపి కార్యకర్తలుకు పింఛన్ లు రద్దు చేశారు. ఇంట్లో శుభకార్యాలు వేరు. రాజకీయాలు వేరు అని నాగార్జున అన్నారు.

# శ్రీ శ్రీ శ్రీ పైడితల్లమ్మ సిరిమానోత్సవం వచ్చు భక్తులు వాహనములు పార్కింగ్ చేసే స్థలం




**విజయనగరం, ఎల్లో సింగం (ప్రతినిధి):** మంగళవారం జరుగు శ్రీ శ్రీ శ్రీ పైడితల్లి అమ్మ సిరిమానోత్సవం సందర్భంగా దర్శనార్థం వాహనాలలో వచ్చు భక్తులు పార్కింగ్ చేసుకొనుటకు గాను వివిధ పార్కింగ్ ప్రదేశాలను ప్రజల సౌకర్యార్థమై ఏర్పాటు చేయడమైనది . కావున అ.ర్ దామోదర్ %×ూ.నా% జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ , విజయనగరం వారి ఉత్తర్వాలు ప్రకారము ఈ దిగువ తెలిపిన ప్రదేశాలు లో మీ యొక్క వాహనాలు ను పార్కింగ్ చేసి పోలీస్ వారికి సహకరించగలరని మనవి . విశాఖపట్నం, కోరుకొండ , జామి , అలమండ , కొత్తవలస పరిసర ప్రాణ తాలు వైపు నుండి సిరిమానోత్సవం నిమిత్తం వచ్చే కార్లు , ఆటోలు, ద్విచక్రవాహనాలు అందరూ ఎత్తు బ్రిడ్జి మీదుగా మయూరి జంక్షన్ , ఆర్టీసీ కాంప్లెక్స్ , బాలాజీ జంక్షన్ %-% ఐస్ ఫ్యాక్టరీ జంక్షన్ వైపు గా చేరుకొని అచట ఏర్పాటు చేసిన కాశి రాజు సర్కస్ గ్రౌండ్, అయోధ్యమైదానం , MR కాలేజీ బాయ్స్ హాస్టల్ మరియు పార్కింగ్ స్థలాలు లో తమ వాహనాలు ను పార్కింగ్ చేయవలెను. II ధర్మపురి , డెంకాడ మరియు పరిసర ప్రాంతాలు వైపు నుండి సిరిమానోత్సవం నిమిత్తం వచ్చే కార్లు , ఆటోలు, ద్విచక్రవాహనాలు అందరూ ఐస్ ఫ్యాక్టరీ జంక్షన్ మీదుగా కాశి రాజు సర్కస్ గ్రౌండ్ , అయోధ్యమైదానం మరియు MR కాలేజీ బాయ్స్ హాస్టల్ పార్కింగ్ స్థలాలు లో తమ వాహనాలు పార్కింగ్ చేయవలెను. 3.డెంకాడ ,నాతవలస , శ్రీకాకుళం , భోగాపురం పరిసర ప్రాంతాలు వైపు నుండి సిరిమానోత్సవం నిమిత్తం వచ్చే కార్లు , ఆటోలు, ద్విచక్రవాహనాలు అందరూ రాజీవ్ నగర్ కాలనీ జంక్షన్ %-% దాసన్నపేట జంక్షన్ మీదుగా అయ్యకోనేరువద్ద ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలం లో గాని , మరియు రాజీవ్ నగర్ జంక్షన్ మీదుగా రింగ్ రోడ్డు మీదుగా పోర్ట్ సిటీ స్కూల్ , %ూఎచీ% లేఔట్ లో ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలాలు లో తమ వాహనలును పార్కింగ్ చేయవలెను.

4 నెల్లిమర్ల , చీపురుపల్లి, రాజం , గరివిడి , గుర్ల పరిసర ప్రాంతాలు వైపు నుండి సిరిమానోత్సవం నిమిత్తం వచ్చే కార్లు , ఆటోలు, ద్విచక్రవాహనాలు అందరూ కొత్తపేట నీళ్ళ ట్యాంక్ జంక్షన్ మీదగా , కొత్తపేట- మండపం - పాత బస్టాండ్ మీదుగా రాజీవ్ స్పోర్ట్స్ స్టేడియం , %ఋూఋ% ఇండోర్ స్టేడియం లో పార్కింగ్ చేయవలెను .

5 గజపతినగరం , బొబ్బిలి , సాలూరు , పార్వతీపురం, గంట్యాడ , %ూ%.కోట మరియు పరిసర ప్రాంతాలు వైపు నుండి సిరిమానోత్సవం నిమిత్తం వచ్చే కార్లు , ఆటోలు, ద్విచక్రవాహనాలు అందరూ కలెక్టర్ ఆఫీస్ నుండి గూడ్స్ షెడ్ - cmr జంక్షన్ మీదుగా CMR షాపింగ్ మాల్ కి Opposite లో ఉన్న పార్కింగ్ ప్లేస్ లో వాహనాలు పార్కింగ్ చేయవలెను , పీజీ స్టార్ హాస్పిటల్ ప్రక్కన గల ఖాళీ స్తలం లో మరియు %ూదీ×% మెయిన్ జంక్షన్ నుండి రామానాయుడు రోడ్డు మీదుగా ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్ వద్ద గల పార్కింగ్ స్తలాల లో తమ వాహనాలు పార్కింగ్ చేయవలెను .

వాహనాలు నిషేదిత ప్రదేశములు:తేది 07.10.25 న నుండి ఉదయం 8 గంటలు నుండి రాత్ర 10 గంటలు వరకు ఈ క్రింద నిర్దేశించబడిన ప్రదేశాలకు అన్ని వాహనములు రాకపోకలు నిషేదించడమైనది.

బాలాజీ జంక్షన్ నుండి సింహాచలం మెడ జంక్షన్ వరకు.

సింహాచలం మెడ జంక్షన్ వైపు నుండి కోట వరకు .

బాలాజీ జంక్షన్ నుండి గంట స్థంబం వరకు .

MR కాలేజీ జంక్షన్ నుండి గురజాడ సర్కిల్ వరకు.

కన్యకా పరమేశ్వరి గుడివైపు నుండి గంటస్తంబం వరకు.

టాక్సీ స్టాండ్ వైపు నుండి గంట స్తంబం వరకు.

సామ్రాట్ లాడ్జి జంక్షన్ నుండి శివాలయం మీదుగా %వీ+% రోడ్డు వరకు.

కమ్మవీది జంక్షన్ జంక్షన్ మూడు లాంతర్లు జంక్షన్ వరకు .

గుమ్చి జంక్షన్ నుండి కోట జంక్షన్ వైపుకు అన్ని వాహనాలు రాకపోకలు నిషేదించడమైనది.

గమనిక : నిషేదించ బడిన స్థలాలు లో ప్రజలు తమ వాహనాలు పార్కింగ్ చేసినచో ట్రాఫిక్ పోలీస్ వారు వాహనములు స్వాధీనం తో పాటు జరిమానా కూడా విధించ బడును .

# ఆదికర్మ యోగి అభియాన్ విజన్ ప్లాన్ పారదర్శకంగా చేపట్టాలి

## వైద్యసేవలు అమలులో తాత్సరం వద్దు

## ఎమ్మెల్యే మరియు రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ శిరీష దేవి





రంపచోడవరం(రాజవొమ్మంగి)ఎల్లోసింగం
ఆదికర్మయోగి అభియాన్ పథకంలో భాగంగా చేపట్టే కార్యక్రమాల్లో పూర్తి పారదర్శకంగా చేపట్టాలని రంపచోడవరం ఎమ్మెల్యే మరియు రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ మిరియాల మిరియాల శిరీషదేవి అన్నారు. మండలంలోని కింద్ర పంచాయతీ కార్యాలయం ఆవరణలో శు క్రవారం సర్పంచ్ బి. సత్యనారాయణ అధ్యక్షతన ఆదికర్మ యోగి అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఆమె మాట్లాడుతూ ఈ పథకం చాలా ఉపయోగ కరమైందన్నారు. దీనిని ప్రస్తుతం కొన్ని గ్రామాలకే పరిమితం చేశామని త్వరలో అన్ని గ్రామాల్లోనూ అమలు చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రాముఖ్యంగా ఈ పథకం ముఖ్య ఉద్దేశ్యం గ్రామాల్లో వెనుకబడిన మన లాంటి గిరిజన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కల్పన మరియు ఇతర అభివృద్ధి కార్యక్రమాలు అమలు కొరకు ఒక ప్రణాళిక సిద్ధం చేయుట అన్నారు. దానిలో భాగంగా 2025-2030 మధ్య కాలంలో 5 సంవత్సరముల కాలంలో ప్రణాళిక సిద్ధం చేసి ప్రతిపాదనలు చేసిన మౌళిక సదుపాయాల కల్పనకు అవకాశాలు ఉంటాయన్నారు. కాబట్టి మన గ్రామాలకు అవసరమైన అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు క్షుణ్ణంగా ఎలాంటి బేషజాలు లేకుండా ఎంపిక చేసుకువాలని అవసరమైన అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు క్షుణ్ణంగా ఎలాంటి బేషజాలు లేకుండా ఎంపిక చేసుకువాలని కోరారు. తద్వారా ఆయా గ్రామాల్లో ఎలాంటి అభివృద్ధి చెందాలో గ్రామస్థాయి నుండి విజన్ ప్లాన్ తయారు చేసుకుని ఆ ప్లాన్ ని గ్రామసభలో ఆమోదం పొందడానికి చర్యలు చేపట్టాలని కోరారు.

**ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి**

నియోజకవర్గ వ్యాప్తంగా ఏర్పాటు చేస్తున్న వైద్య శిభిరాలు సక్రమంగా నిర్వహించాలని కోరారు. కింద్ర లో నిర్వహించిన వైద్యశిభిరాన్ని శుక్రవారం ఆమె ఆకస్మికంగా పర్యవేక్షణ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. అందిస్తున్న మందులను క్షుణ్ణముగా పరిశీలించిన ఆమె కాలం చెల్లిన మందులు ఉంటే వాటిని ఉపయోగించకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. ఇప్పటికే ఆయా ప్రాంతాల్లో గతంలో అనేకమంది రోగాలపాలైన సంగతిపై ఆరా తీసి అందరికి ఆరోగ్యంగా ఉండేలా వైద్య సిబ్బంది ప్రతీ ఇంటికీ వెళ్లి ప్రత్యేక శ్రద్ధ తీసుకుని వారికి సేవలు అందించా లన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర పరిశ్రమలు మరియు మౌళిక వసతుల కల్పన విభాగం డైరెక్టర్ గొల్లపూడి పెద్దిరాజు, %ూవీజ% చైర్మన్ లోతా లక్ష్మణరావు, %ూవీజ% డైరెక్టర్ లు కేసిరెడ్డి శివ, గట్టి మాణిక్యం, మాజీ సొసైటీ అధ్యక్షులు గణజాల తాతారావు, దూసరపాము ఎంపీటీసీ నల్లా సత్తిబాబు, బీజేపీ మండలం అధ్యక్షులు తాము సూరిబాబు, జనసేన మండల నాయకులు బొదిరెడ్డి త్రిమూర్తులు, తెదేపా నాయకులు బారంగి అనుదీప్, గున్నయ్య, ఎంపీపీ గోము వెంకట లక్ష్మి, ఎంపీడీఓ లోకుల యాదగిరీశ్వరరావు, %×జణూ జణూూ% డి. సుజాత, పర్యవేక్షకురాలు బి. అమ్మిరాజు, %వీజుూ% సూరయ్య రెడ్డి, సచివాలయం సిబ్బంది, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇందుకూరుపేట గ్రామపంచాయతీ నందు గ్రామసభ

## గ్రామ అభివృద్ధికి నిధుల విషయమై తాము పూర్తి సహాయ సహకారాలు అందిస్తాము... మండల అధ్యక్షులు గోళ్ళ చంటిబాబు



దేవీపట్నం ఎల్లో సింగం (ప్రతినిధి):
ఇందుకూరుపేట గ్రామపంచాయతీ నందు ప్రతి నెల నిర్వహించు గ్రామసభ సర్పంచ్ కారం కృష్ణ బాబు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా దేవీపట్నం మండలం టిడిపి అధ్యక్షులు గోళ్ళ చంటిబాబు, జనసేన మండల అధ్యక్షులు చారపు రాయుడు, బిజెపి మండల అధ్యక్షులు కారం రామన్న దొర హాజరవడం జరిగినది సభను ఉద్దేశించి సర్పంచ్ కారం కృష్ణ బాబు మాట్లాడుతూ ఇందుకూరుపేట పంచాయతీ నందు పారిశుధ్యం క్లోరినేషన్ ఎప్పటికప్పుడు చేయడం జరుగుతుందని అదేవిధంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు ముందస్తుగా ప్రతిపాదనలు చేయడం వీధుల్లో డ్రైనేజీలకు ప్రతిపాదన లు పంపడం జరిగినది నిధులు విడుదల కాగానే పనులు ప్రారంభానికి శ్రీకారం చుడతారని తెలిపారు అదేవిధంగా టిడిపి మండల అధ్యక్షులు గోళ్ళ చంటిబాబు మాట్లాడుతూ ఇందుకూరుపేట పంచాయితీ గ్రామ అభివృద్ధి విషయంలో తమ వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని గ్రామంలో అక్కడక్కడ వీధుల్లో సిసి రోడ్ల విషయం, డ్రైనేజీ నిర్మాణం కొరకు తమ ఎమ్మెల్యే శిరీష గారితో మాట్లాడి అభివృద్ధి శ్రీకారం చుడతానని అదేవిధంగా గ్రామంలో పారిశుధ్యం క్లోరినేషన్ ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా పంచాయతి తగు చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శి ఎప్పటికప్పుడు గ్రామంలో పర్యవేక్షణ చేసి చూసుకోవలసిన బాధ్యత తనపై ఉందని పంచాయతీ అభివృద్ధి లక్ష్యంగా తాము పని చేస్తామని తెలిపారు. అదేవిధంగా చారపు ఎప్పటికప్పుడు గ్రామంలో పర్యవేక్షణ చేసి చూసుకోవలసిన బాధ్యత తనపై ఉందని పంచాయతీ అభివృద్ధి లక్ష్యంగా తాము పని చేస్తామని తెలిపారు. అదేవిధంగా చారపు రాయుడు మాట్లాడుతూ డిప్యూటీ ఉప ముఖ్యమంత్రి గ్రామ అభివృద్ధికి ఎన్ఆర్ఈజీఎస్ నిధులు, మంజూరు విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని నిధులు ఎప్పుడు విడుదలైన వెంటనే అభివృద్ధికి శ్రీకారం చుట్టాలని తెలిపారు

బిజెపి మండల అధ్యక్షులు కారం రామన్న దొర మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పంచాయతీల అభివృద్ధికి అనేక కోట్ల రూపాయలు నిధులు విడుదల చేస్తున్నారని దీనిలో ముఖ్యమైనవి 15వ ఆర్థిక సంఘం నిధులు, ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో దేవీపట్నం హెడ్ క్వార్టర్ అయినట్టుఇందుకూరుపేటగ్రామపంచాయ తీని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం నిధులతో ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దాలని తెలిపారు ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ కాలచ ర్ల రవి ఇందుకూరుపేట సొసైటీ చైర్మన్ మాగాపు బాబురావు , కొత్తపల్లి సత్యనారాయణ, పల్లపాటి నాగేశ్వరరావు, కారం పోసమ్మ, బిజెపి మండల కార్యదర్శి అయినాల వెంకటేశ్వరరావు కట్టుమూరి వీరబాబు కొమరం దొరబాబు మట్ట సందీపు కారం దుర్గాప్రసాదు మండల వ్యవసాయ అధికారిని ఎం సత్య దేవి, ఇతర టిడిపి నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు, సచివాలయం సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి ఎం సురేషు ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

# ఒడిశా నైనీ నుంచి తమిళనాడు జెన్ కో కు 2.88 మిలియన్ టన్నుల బొగ్గు సరఫరా.

**-సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ తో తమిళనాడు జెన్ కో ఎండీ ఎం.గోవిందరావు చర్చలు.**

**-10 రోజుల్లో పూర్తి కానున్న ఇంధన సరఫరా ఒప్పందం.నైనీ బొగ్గు కు మొదటి వినియోగదారుగా తమిళనాడు.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం
సింగరేణి భవన్ :సింగరేణి సంస్థ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఒడిశా లోని నైనీ బొగ్గు బ్లాక్ నుంచి తమిళనాడు పవర్ జనరేషన్ కార్పోరేషన్కు బొగ్గును సరఫరా చేసేందుకు సర్వం సిద్ధమైంది. ఈ బ్లాక్ నుంచి ఏటా 2.88 మిలియన్ టన్నుల బొగ్గు సరఫరాకు తమిళనాడు జెన్ కో తో సింగరేణి సంస్థ మరో 10 రోజుల్లో ఇంధన సరఫరా ఒప్పందం చేసుకోనుంది. ఈ మేరకు శుక్రవారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో తమిళనాడు పవర్ జనరేషన్ కార్పొరేషన్ ఎండీ ఎం.గోవిందరావు %ా%. సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ ను కలిసి చర్చలు జరిపారు. తమిళనాడులోని తుత్తుకూడి జిల్లా ఉడింగిడిలో ఉన్న 1200 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ కోసం ప్రతీ ఏడాది 2.88 మిలియన్ టన్నుల జీ-11 బొగ్గు అవసరముందని తమిళనాడు జెన్ కో ఎండీ ఎం.గోవిందరావు పేర్కొన్నారు. సింగరేణి నుంచి ఈ బొగ్గును సరఫరా చేయాల్సిందిగా కోరారు. దీనిపై సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ స్పందిస్తూ... ఒడిశా లోని నైనీ బొగ్గు బ్లాక్ నుంచి ఉత్పత్తి ప్రారంభమైన నేపథ్యంలో రైలు, జల మార్గంలో సరఫరా చేసేందుకు సంసిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ మేరకు బొగ్గు సరఫరాకు ఏర్పాట్లు చేయాల్సిందిగా నైనీ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అదే సమయంలో తమిళనాడు జెన్ కో తో మరో 10 రోజుల్లో ఇంధన సరఫరా ఒప్పందంపూర్తయ్యేలాచర్యలు తీసుకోవా ల్సిందిగా బొగ్గురవాణా, మార్కెటింగ్ శాఖ అధికారులకు స్పష్టం చేశారు. సింగరేణితో తమిళనాడు జెన్ కోకు ఉన్న దీర్ఘ కాలిక బంధాన్ని మరింత బలపరిచేందుకు ఈ ఒప్పందం దోహదపడుతుందని ఈ సందర్భంగా సీఎండీ ఎన్.బలరామ్, తమిళనాడుజెన్కోఎండీ ఎం.గోవిందరావు పేర్కొన్నారు. ఇప్పటికే సింగరేణి ద్వారా తమిళనాడు లోని నార్త్ చెన్నై విద్యుత్ ప్లాంట్కు ప్రతీ ఏడాది 1.75 మిలియన్ టన్నుల బొగ్గు సరఫరా జరుగుతోంది. తాజాగా ఒడిశాలోని నైనీ ప్రాజెక్టు నుంచి ఏడాదికి 2.88 మిలియన్ టన్నుల బొగ్గు సరఫరాకుఅంగీకారం కుదిరింది. ఈ నేపథ్యంలోనైనీబొగ్గుకమొదటి వినియోగదా రుగా తమిళనాడు నిలవనుండటం విశేషం. ఈ సమావేశంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(కోల్ మూవ్మెంట్) బి.వెంకన్న, జీఎం( కో ఆర్డినేషన్, మార్కెటింగ్) టి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

# జీఎస్టీ రేట్లు తగ్గింపు వల్ల రైతులకు గొప్ప వరం : టిడిపి మండల అధ్యక్షుడు గోళ్ళ చంటిబాబు

## ఉమ్మడి కూటమి ప్రభుత్వం జీఎస్టీ తగ్గింపు భారత దేశ ప్రజలకు ఎంతో సంతోషం

దేవీపట్నం(ఎల్లో సింగం ప్రతినిధి): రంపచోడవరంనియోజకవర్గ శాసనసభ్యురాలు మిరియాల శిరీష దేవి విజయభాస్కర్ వారి ఆదేశాల మేరకు కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గింపు నిర్ణయం ప్రజలకు అవగాహన కల్పించాలని ఉద్దేశంతో గ్రామంలో పంచాయతీ నుంచి హైస్కూల్ వరకు ర్యాలీ నిర్వహించి ప్రతి దుకాణదారులకు అదే విధంగా రైతులకు వ్యాపారస్తులకు గ్రామ ప్రజలకు అవగాహన చేసి తెలియజేయడం జరిగినది దీనిలో భాగంగానే టిడిపి మండల అధ్యక్షులు గొళ్ళ చంటిబాబు, మండల వ్యవసాయ అధికారిని ఎం. సత్యాదేవి ఆధ్వర్యంలో ఇందుకూరుపేట గ్రామంలో ర్యాలీ మరియు ప్రజలకు అవగాహన సదస్సు తెలియజేయడమైనది గ్రామపంచాయతీ నందు హై స్కూల్ వరకు ర్యాలీ నిర్వహించి గ్రామంలో రైతులకు ప్రజలకు వ్యాపారస్తులకు జీఎస్టీ విధానం తగ్గింపు వలన కలుగు లాభాలను వివరించడం జరిగినది కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గింపు నిర్ణయం తీసుకోవడం ఉమ్మడి కూటమి ప్రభుత్వం విజయంగా భావిస్తున్నామని జీఎస్టీ తగ్గింపు వలన సుమారు 360కు పైగా వస్తువులపై తగ్గింపు వర్తిస్తుందని ముఖ్యంగా దేశానికి వెన్నుముక అయినటువంటి రైతులకు గొప్ప వరం ఎంతో శ్రేయస్సు అని వ్యవసాయరంగ నికి సంబంధించి రైతులకు వ్యవసాయ పనిముట్లు,ట్రాక్టర్లు, టైర్లు,వ్యవసాయ యంత్రాలు, తదితర వస్తువులపై భారీ తగ్గింపు చేయడం కేంద్రంలో నరేంద్ర మోడీని, రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ను ప్రజలు హర్షిస్తున్నారని దీనికి ముందు 18 శాతం ఉన్న జీఎస్టీ ని ఐదు శాతం తగ్గించి గొప్ప నిర్ణయం తీసుకున్నారు అని, జీఎస్టీ తగ్గింపు వల్ల వ్యవసాయ ట్రాక్టర్లకు ఏడు శాతం ఆదా అవుతుంది అని, వ్యవసాయ యంత్రాలకు పెస్టిసైడ్స్ కు ఏడు శాతం ఆదా వుతుందని, ట్రాక్టర్ టైరు విడిభాగాలకు 13 శాత అదవుతుందని, వ్యవసాయ రంగానికి సంబంధించి అన్ని రకాల యంత్రాలు పనిముట్లు ఎరువులు సంబంధించి ఐదు శాతం తగ్గింపు పై దేశ రైతాంగం వర్షం వ్యక్తం చేస్తున్నారని అదేవిధంగా మన నియోజకవర్గ అభివృద్ధికి రంపచోడవరం నియోజకవర్గం శాసన సభ్యురాలు మిరియాల సిరిసా దేవి విజయభాస్కర్ నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు బిజెపి మండల అధ్యక్షులు కారం రామన్న దొర మాట్లాడుతూ జీఎస్టీ తగ్గింపు వల్ల కేంద్ర ప్రభుత్వం తీసుకున్న సంచలనాత్మక నిర్ణయం వల్ల ముఖ్యంగా వ్యవసాయ రైతుల ఎంతో లాభదాయకమని వారు ఎంతో హర్షం వ్యక్తం చేస్తున్నారని కూటమి ప్రభుత్వం ప్రజలు అంచన తగ్గట్టుగానే మరిన్ని సంక్షేమ పథకాలు ముందు



ముందు తీసుకురాబోతుందని తెలిపారు

ఈ కార్యక్రమంలో సర్పంచ్ కారం కృష్ణ బాబు, జనసేన మండల అధ్యక్షుడు చారపు రాయుడు, టిడిపి నాయకులు మాజీ మండల అధ్యక్షులు ముంద్రు మధుసూదన రావు, కొత్తపల్లి సత్యనారాయణ కారం పోచమ్మ, పల్లపాటి నాగేశ్వరరావు పీ రుగాని ఏసు, ఎంపీడీవో ఎస్ సల్మాన్ రాజు, వీఆర్వో ఉదయ్ కాంత్, పంచాయతీ కార్యదర్శి ఎం సురేష్, వైస్ సర్పంచ్ కాలచర్ల రవి, బిజెపి కార్యదర్శి అయినాల వెంకటేశ్వరరావు, కట్టుమూరి వీరబాబు మట్ట సందీప్ నాయుడు, అయినవిల్లి భద్రం గ్రామ ప్రజలుసచివాలయం సిబ్బంది టిడిపి జనసేన బిజెపి కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జిందాల్ నిర్వాసితులకు న్యాయం జరిగే వరకూ పోరాడుతాం

## ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చల్లా జగన్

శృంగవరపుకోట, (ఎల్లో సింగం ప్రతినిధి): హెూం మంత్రి అనిత నక్కపల్లి బల్క్ డ్రగ్ నిర్వాసితులకు మద్దతుగా నిలుస్తుంటే, మన జిల్లా మంత్రి స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ నిర్వాసితులను పట్టించుకోకపోవడం విచారకరమని ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చల్లా జగన్ అన్నారు శుక్రవారం బొడ్డవరలో జిందాల్ నిర్వాసితులతో కలసి వారికి మద్దతుగా నిరాహార దీక్షలో కూర్చుని మాట్లాడారు ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ నిరుపేదల భూముల నుంచి కంపెనీల పేరుతో భూమి దోచుకుని కంపెనీలు కట్టకుండా అదే భూమిని ఇతర అవసరాలకు అమ్ముకునే విధంగా జీవోలు తెచ్చి భూములు ఇచ్చిన రైతులను గాలికి వదిలేస్తున్న ప్రభుత్వాలు యామాన్యాలుచేస్తున్న మోసాలకు వ్యతిరేకంగా రైతుల పక్షాన నిలబడి పోరాడుతామని ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చల్లా జగన్ తెలిపారు 18 సంవత్సరాలైనా కంపెనీ కట్టనందున చట్టం ప్రకారం వారి అప్పగించాలని జగన్ డిమాండ్ చేశారు దళిత గిరిజనుల వద్ద మోసం చేసి తీసుకున్న జిందాల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలన్నారు కంపెనీ కడతానని, ఉద్యోగాలు షేర్లు ఇస్తానని చెప్పి



కంపెనీ కట్టకుండా అదే భూమిని జీవో నెంబర్ 14 తెచ్చి ఇతర పరిశ్రమల పేరుతో సేకరించిన భూమిని అంతటినీ ప్లాట్లగా మార్చి అమ్ముకోవడం అంటే కంపెనీ కోసం భూములు ఇచ్చిన పేదలందరినీ గాలికి వదిలేయడమేనన్నారు నిర్వాసితుల భూమి నిర్వాసితులకు ఇచ్చేంతవరకు పోరాడుతూనే ఉంటామని సపోరాడుతూనే ఉంటామని చల్లా జగన్ హెచ్చరించారు.

# రాష్ట్ర కార్యదర్శి ఇంట ఘనంగా దసరా వేడుకలు



శృంగవరపుకోట, ఆలుగుబిల్లి(ఎల్లో సింగం ప్రతినిధి): విజయదశమి వేడుకలల్లో టీడీపీ రాష్ట్రా కార్యదర్శి చంద్రశేఖర్,సుబ్బలక్ష్మి దంపతులు కుటుంబసభ్యులుతో కలసి అలుగుబిల్లి గ్రామంలో తన సోదరడు కుమారుడైన సుజయ్ నాయుడు నివాసంలో దస్సరా వేడుకలు ఘనంగా నిర్వహించమని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వరాలతో ఆనందంగా ఉండాలని ఆ దుర్గా దేవిని వేడుకున్నామని అన్నారు. అలాగే మన నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలపై బుధవారం ఎంపీ భారత్ తో మాట్లాడానని అందుకు అయన సానుకూలంగా స్పందించారాని ఈ సందర్బంగా రాష్ట్ర కార్యదర్శి తెలిపారు. కార్యక్రమంలో ప్రసాద్ రావు,ఉమా,సాన్విక,సుజయ్ నాయుడు మనమడు ధన్విన్ నాయుడు పాల్గొని దుర్గా దేవికి పూజలు చేశారన్నారు.

# సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ వారి కార్యాలయం విజయనగరం

విజయనగరం, (ఎల్లో సింగం ప్రతినిధి):

ఉత్తరాంధ్ర ఇలవేల్పు శ్రీ శ్రీ శ్రీ పైడితల్లి అమ్మవారి జాతర మహెూత్సవాలకు సంబంధించి 06,07 తేదీలలో జరిగే ఉత్సవ ఏర్పాటుపై విజయనగరం పార్లమెంటు సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు ఈరోజు స్థానిక శాసనసభ్యురాలు అదితి విజయలక్ష్మి గజపతిరాజు తో కలిసి విజయనగరం జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్(%ఙా), ఞూ% వారిని వారి కార్యాలయం నందు కలిసి అమ్మవారు ఉత్సవాలు జరిగే సమయాలలో శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా, అలాగే భక్తులు సమూహము ఎక్కువగా ఉంటుంది కనుక వారికి దర్శనం ఏర్పాట్లలో ఇటువంటి అసౌకర్యం కలగకుండా తగిన చర్యలు చేపట్టాలని, అలాగే ఆ సమయంలో బయటి నుంచి జిల్లాకు ఎక్కువగా వెహికల్స్ రావడం వల్ల ట్రాఫిక్ రద్దీ ఉండటం వలన దానిని నియంత్రించే విధంగా చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా భక్తులు రద్దీ ఎక్కువగా ఉండటం



వలన దొంగతనాలు జరగటానికి ఆస్కారం లేకుండా తగు చర్యలు తీసుకొనవలనని స్థానిక శాసనసభ్యురాలు వారితో కలిసి ఎస్పీ కి తగు సూచనలు ఇచ్చారు.

# ఎమ్ ఎస్ ఎమ్ ఈ పార్కులు రావాలి మా ప్రాంత ప్రజలు బాగుపడాలి రాష్ట్ర కార్యదర్శి

శృంగవరపుకోట, ఆలుగుబిల్లి(ఎల్లో సింగం ప్రతినిధి):



ఎస్.కోట మండలం ఆలుగుబిల్లి గ్రామ సచివాలయంలో గ్రామ సభ నిర్వహించామని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి రాయవరపు చంద్రశేఖర్ రావు తెలిపారు. కార్యక్రమంలో ముక్యంగా భూములు రీ సర్వే మరియు పంచాయతీలో సమస్యలుపై చర్చించామని మరియు ఎమ్ ఎస్ ఎమ్ ఈ పార్కులపై చరచ్చించామని ఈ పార్కులు శృంగవరపుకోట మండలంలో వస్తే యువతకు ఉద్యోగాలు వస్తాయని తద్వారా మన నియోజకవర్గమే అభివృద్ధిలోకి వస్తుంది అని గ్రామస్తులు అందరూ తెలిపారని రాయవరపు చంద్రశేఖర్ తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బోనేశ్వరమ్మ, మాజీ సర్పంచ్ బీల. వెంకటేశ్వర్లు ,గొంప. అప్పారావు, గొంప. గణేష్ నాయుడు, రాయవరపు.అప్పలసత్యం, ఎడ్ల. రాము గ్రామ సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గున్నారన్నారు.

# తుఫాన్ల పట్ల అప్రమతంగా ఉండాలి

## కలెక్టర్లను ఆదేశించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు

విజయనగరం,,(ఎల్లో సింగం ప్రతినిధి): భారీ వర్షాల పట్ల జిల్లా కలెక్టర్లు అప్రమతంగా ఉండాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి వర్షం నష్టంపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందరహంగా కలెక్టర్ ఎస్. రాం సుందరం మాట్లాడుతూ లోతట్టు ప్రాంతాల్లో తగు జాగ్రత్తలు తీసుకున్నామని, తాగు నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకున్నామని వివరించారు. జిల్లాలో ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీకున్నామని తెలిపారు.



# స్వచ్ఛ ఆంధ్ర అవార్డ్స్ 2025

## జిల్లాకు రాష్ట్రస్థాయి అవార్డులు రెండు జిల్లాస్థాయి అవార్డులు 48

విజయనగరం,(ఎల్లో సింగం)
స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర (SASA) కార్యక్రమం కింద రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర అవార్డ్స్ 2025ను ప్రకటించిందని, అందులో భాగంగా మన జిల్లాకు రెండు రాష్ట్ర స్థాయి అవార్డులు 48 జిల్లాస్థాయి అవార్డులు వచ్చాయని జిల్లా కలెక్టర్ ఎస్ రా%శీ%సుందర్ రెడ్డి తెలిపారు. గురువారం గాంధీ జయంతి వేడుకలు అనంతరం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ తడి%-%పొడి చెత్త నిర్వహణ, ప్లాస్టిక్ తగ్గింపు, (Reduce, Reuse, Recycle), సుస్థిర పద్ధతులు వంటి ప్రమాణాలపై నిర్వహించిన రేటింగ్ ఆధారంగా అవార్డుల ఎంపిక జరిగిందన్నారు. అందులో స్వచ్ఛ ప్రభుత్వ కార్యాలయాలు విభాగంలో ఎపిఇపిడిసిఎల్ కార్యాలయము, స్వచ్ఛ మున్సిపాలిటీలు విభాగంలో (50 వేల నుండి ఒక లక్ష జనాభా) బొబ్బిలి మున్సిపాలిటీ రాష్ట్ర స్థాయి అవార్డులకు ఎంపిక కాగా జిల్లాస్థాయి అవార్డులకు 48 మంది ఎంపికయ్యారని కలెక్టర్ వివరించారు. అవార్డులకు ఎంపికైన వారందరికీ ఈనెల ఆరవ తేదీన ఒక ప్రత్యేక కార్యక్రమంలో అవార్డులను ప్రధానం చేస్తారని కలెక్టర్ తెలిపారు. జిల్లాస్థాయి అవార్డులలో బెస్ట్ స్వచ్ఛత గ్రీన్ అంబాసిడర్లుగా బాడంగి మండలం తెంటు వలస పంచాయతీ నుండి బి భీమయ్య దాసు, విజయనగరం మండలం చెల్లూరు పంచాయతీ జి అప్పన్న, చీపురుపల్లి మండలం కర్లాం పంచాయతీ నుండి బి అప్పలస్వామి, ఎల్ కోట మండలం పోత%శీ% పేట పంచాయతీ నుండి బోర దేముడు, గజపతినగరం మండలం గజపతినగరం పంచాయతీ నుండి డి మహంకాళి ఎంపిక కాగా బెస్ట్ స్వచ్ఛత ఎన్జీవో గా స్పార్క్ సొసైటీ ఎంపికైందని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా బెస్ట్ స్వచ్ఛత వారియర్స్ గా విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్ నుండి అడ్డాకుల కృష్ణారావు, దశమంతుల భాస్కరరావు, బొబ్బిలి మున్సిపాలిటీ నుండి బంగారి నాగరాజు, రాజాం మున్సిపాలిటీ నుండి పడాల వెంకటి, నెల్లిమర్ల మున్సిపాలిటీ నుండి పి పైడిరాజు ఎంపిక కాగా స్వచ్ఛ అంగన్వాడీలుగా భూసాయ వలస, గొల్లల వలస, జామి, మదనాపురం, రాకోడు అంగన్వాడి కేంద్రాలు ఎంపికయ్యాయని తెలిపారు. స్వచ్ఛ బస్ స్టేషన్గా రాజాం బస్ స్టేషన్, స్వచ్ఛ ప్రభుత్వ కార్యాలయం గా బొబ్బిలి సబ్ ట్రెజరీ ఆఫీస్ ఎంపికయ్యాయి. అదేవిధంగా స్వచ్ఛ గ్రామ పంచాయతీలుగా బాడంగి మండలం ఆకుల కట్ట, బొండపల్లి మండలం అంబటి వలస, విజయనగరం మండలం పంచాయతీలుగా బాడంగి మండలం ఆకుల కట్ట, బొండపల్లి మండలం అంబటి వలస, విజయనగరం మండలంద్వారపూడి, భోగాపురం మండలం నందిగామ, గజపతినగరం మండలం తుమికాపల్లి ఎంపిక అయ్యాయని, స్వచ్ఛ ఆస్పత్రులుగా పూసపాటి రాగా పిహెచ్సి, రాజాం ఏరియా ఆసుపత్రి, గరివిడి పీహెచ్సీ ఎంపికయ్యాయి. అదేవిధంగా స్వచ్ఛ హాస్టల్స్ గా పెరుమాలి సాంఘిక సంక్షేమ బాయ్స్ హాస్టల్, చీపురుపల్లి బీసీ కాలేజ్ గర్ల్స్ హాస్టల్, బొబ్బిలి జి టి డబ్ల్యూ ఆశ్రం స్కూల్ ఎంపికయ్యాయి.స్వచ్ఛ ఇండస్ట్రీస్ విభాగంలో ఎస్ఎంఎస్ ఫార్మాసిటికల్స్, ధనిక ఆక్వా ఎక్స్పోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్, మహి ఎడిబుల్ ఆయిల్స్ ఎంపికయ్యాయి. స్వచ్ఛ మున్సిపాలిటీగా విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్, స్వచ్ఛ రెసిడెన్షియల్ స్కూల్ గా వేపాడ గురుకులం, స్వచ్ఛ రైతుబజార్గా ఎస్.కోట రైతు బజార్ ఎంపికయ్యాయి. స్వచ్ఛ స్కూల్స్ విభాగంలో రంగరాయపురం ఎంపీపీ స్కూల్, కొత్తపేట స్వామి వివేకానంద ఎంపీపీ స్కూల్, కుమరాం కేజీబీవీ, కొట్టక్కి జడ్పీ హైస్కూల్, కొత్తవలస అర్ధనాపాలెం ఏపీఎంఎస్ ఎంపికయ్యాయి. స్వచ్ఛ ఎస్ ఎల్ ఎఫ్ విభాగంలో విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్ నుండి అమ్మ జ్యోతి పి ఎస్ పి పి ఎస్ లిమిటెడ్, బాబామెట్ట పి ఎస్ ఎస్ పి పి పి లిమిటెడ్, వైయస్సార్ అర్బన్ ఐకెపి పరస్పర సహాయక సహకార పొదుపు మరియు పరపతి సంఘం ఎంపికయ్యాయి. స్వచ్ఛ విలేజ్ ఆర్గనైజేషన్లుగా విజయనగరం మండలం ద్వారపూడి, గజపతినగరం మండలం కాలం రాజుపేట, బాడంగి మండలం ముగడ, డెంకాడ మండలం పినతాడివాడ, గుర్ల మండలం పోలయవలస ఎంపికయ్యాయి అని కలెక్టర్ వివరించారు. వారందరికీ అభినందనలు తెలిపారు.

## మా ఆకలి కేకలు మీకు వినపడవా? జిందాల్ నిర్వాసితులు

### పండగ పూట కూడా ఆగని నిరసనలు

బొడ్డవరలో జిందాల్ నిర్వాసితుల నిరసన 104 వ రోజు కొనసాగింది. నెలలు గడుస్తున్నా అధికారులు కానీ, ప్రజా ప్రతినిధులు కానీ స్పందించకపోవడం దురదృష్టకరం" అంటూ మండిపడ్డారు. పేద రైతులు, గిరిజనులు, హరిజనులకు ఇచ్చిన వాగ్దానాలు ఒట్టి గాలి మాటలేనా? మా హక్కులు, మా సమస్యలు అధికారులకు ప్రజా ప్రతినిధులకి పట్టవా అంటూ నిలదీశారు.పండగలు మాకు ఉండవా? వినాయక చవితి రోజు నిరసనలోనే గడిపాం దసరా రోజున నిరాహార దీక్షలో కూర్చున్నాం%౯% మా ఆకలి కేకలు మీకు వినపడవా?" అంటూ ఆవేదన వ్యక్తం చేశారు.గాంధీ జయంతి సందర్భంగా రైతులు మహాత్మా గాంధీని స్మరించుకున్నారు. "సత్యం, అహింసా మార్గంలోనే పోరాటం చేస్తాం అన్నారు. న్యాయమైన హక్కుల కోసం చేస్తున్న తమ అహింసా దీక్షలు గాంధీ గారి ఆత్మను కూడా కలచివేస్తుంది అని అన్నారు.తమ భూములు తిరిగి వెనక్కి ఇచ్చే వరకూ తగ్గేది లేదని రైతులు హెచ్చరించారు. రిలే దీక్షలో పాగి రాము, భీమవరపు పైడితల్లి,బావిరెడ్డి



ఈశ్వరమ్మ, పాగి పావని, నీచు దారప్ప, వన్నెపురి సత్యవతి, సిరగం కోటమ్మ, వన్నెపూరి సన్యాసమ్మ, పాగి కన్నాలమ్మ తదితరులు పాల్గొన్నారు."గాంధీ చూపిన అహింసా మార్గంలోనే నడుస్తాము అన్నారు. సమస్యలకి పరిష్కారం చూపకపోతే , పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తాం" అని నిరసనకారులు స్పష్టం చేశారు.

## మల్లనూరు సచివాలయం దసరా మహోత్సవం ఘనంగా నిర్వహించిన కూటమి ప్రభుత్వ నాయకులు ఎమ్మార్పీఎస్ నాయకులు

కుప్పం, (ఏల్లో సింగం)
కుప్పం మండలం మల్లానూరు పంచాయతీ ఈరోజు దసరా పండుగ సందర్భంగా స్వచ్ఛంద వాహనాన్ని పండుగ రోజున ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండాలని సూచిస్తూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సురవతో అభివృద్ధి బాటలో దూసుకు వెళ్తున్న తరుణంలో మల్లానూరు గ్రామ సచివాలయం దగ్గర పూజా కార్యక్రమాలు నిర్వహించి మల్లనూరు కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు కుప్పం మండల ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ రాజకుమార్ నాయకులు సచివాలయం సిబ్బంది గ్రామ స్వచ్ఛంద టీం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర దే యంతో అందరూ ఆరోగ్యంగా ఉండాలని కోరుతూ కార్యక్రమంలో మల్లనూరు కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు ఎమ్మార్పీఎస్



నాయకులు పాల్గొన్నారు

## మహాత్మా గాంధీ మన దేశపు గొప్ప నాయకుడు ఎమ్మెల్యే శ్రీ మద్దులూరి మాలకొండయ్య

గాంధీ జయంతిని పురస్కరించుకుని చీరాల నల్ల గాంధీ తెల్ల గాంధీ బొమ్మ దగ్గర బాపూజీ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశం స్వాతంత్ర్యాన్ని పొందేందుకు బ్రిటిష్ పాలనకి వ్యతిరేకంగా శాంతియుత మార్గంలో పోరాటం చేశారని గుర్తు చేశారు. గాంధీజీ సత్యం, అహింసా అనే విలువలను తన జీవితం ద్వారా ప్రపంచానికి చూపించారని అన్నారు. సహాయనిరాకరణ ఉద్యమం, ఉప్పు సత్యాగ్రహం వంటి ఉద్యమాల్లో భాగస్వామ్యమై భారతీయులందరినీ ఒకటిగా చేర్చారని అన్నారు. భారతదేశపు స్వాతంత్ర



సంగ్రామంలో కోట్లాది మంది ఆయనను ఆదర్శంగాతీసుకున్నారని,ఆయన అన్యాయాన్ని, అసమానతను, అంటరానితనాన్ని తీవ్రంగా వ్యతిరేకించారని పేర్కొన్నారు. 'హరిజనులకు' సమానహక్కులను ఇవ్వాలని, ప్రతీ ఒక్కరూ దేశాన్ని ప్రేమించాలని ఆయన మనకి బోధించారన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం చేసిన త్యాగం, చూపిన ధ్యైర్యం ఇతరులకు మనకు స్ఫూర్తిదాయకమన్నారు. మనం ఆయన సేవలను, త్యాగాన్ని ఎప్పుడూ మర్చిపోకూడదన్నారు. ప్రతి సంవత్సరం అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా దేశమంతా ఆయనను స్మరించుకుంటామని, మనందరం గాంధీజీ విలువలను అనుసరించి, మనదేశాన్నిఎదుగుదలపంయగాతీర్చిదిద్దడంలో భాగమవుదామనిపిలుపునిచ్చారు.ఈకార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సవాల వేదికలను పరిశీలించిన జేసీ సేదు మాధవన్















విజయనగరం, /(ఏల్లో సింగం)
విజయనగరం ఉత్సవాలకు ముస్తాబవుతున్న వేదికలను సంయుక్త కలెక్టర్ సేదు మాధవన్ శుక్రవారం తనిఖీ చేశారు. వేదికల వద్ద చేస్తున్న ఏర్పాట్లను వేదికల ఇంచార్జ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. శనివారంనాటికీ ఏర్పాట్లన్నీ పూర్తి కావాలని ఆదేశించారు.

## కుప్పంలో ఘనంగా గాంధీ మరియు లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు

కుప్పం / ఏల్లో సింగం)
అక్టోబర్ 2న గాంధీ మరియు లాల్ బహదూర్ శాస్త్రి జయంతిని పురస్కరించుకొని గాంధీ విగ్రహం వద్ద మరియు, లాల్ బహదూర్ శాస్త్రి విగ్రహానికి పువ్వులు సమర్పించడం జరిగింది, ఈ



కార్యక్రమంలో, కుప్ప మున్సిపల్ ఫ్లోర్ లీడర్ జిమ్ దామ , మైనారిటీ అధ్యక్షుడు జాకీర్ , మాజీ ఎంపీటీసీ ఉమాపతి , విస్తరణ కమిటీ మెంబర్ మంజునాథ్ , మాజీ గంగమ్మ గుడి డైరెక్టర్ యశ్వంత్ , మాజీ వార్డ్ నెంబర్ హేమంత్ తదితరులు పాల్గొనడం జరిగింది

# ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

## కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ షాలెం రాజు



. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం : రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు మరియు ఆర్థిక, ప్రణాళిక మరియు ఇంధనశాఖామాత్యులు భట్టి విక్రమార్క మల్లు మరియు సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ , ఐఆర్ఎస్ చే ప్రారంభించబడిన నూతన జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఈరోజు తేదీ 02.10.2025 (గురువారం)న గాంధీ జయంతి మరియు విజయదశమి పర్వదినము సందర్భంగా నూతన జనరల్ మేనేజర్ కార్యాలయ పరిపాలన కార్యాకాలపాలను ఆరంభించే కార్యక్రమము డైరక్టర్(ఆపరేషన్) ఎల్.వి. సూర్యనారాయణ , డైరక్టర్ (పి అండ్ పి) కొప్పుల వెంకటేశ్వర్లు కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సంస్థ డైరక్టర్(ఆపరేషన్) ఎల్.వి. సూర్యనారాయణ , డైరక్టర్ (పి అండ్ పి) కొప్పుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 3ఇంక్లైన్ నందు నిర్మించిన జనరల్ మేనేజర్ కార్యలయంను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు మరియు ఆర్థిక, ప్రణాళిక మరియు ఇంధనశాఖామాత్యులు భట్టి విక్రమార్క మల్లు మరియు సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ , ఐఆర్ఎస్ చే ప్రారంభించిన ఈ నూతన కార్యాలయమును ఈరోజు నుండి పరిపాలన కార్యాలపాలను ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు.కొత్తగూడెం ఏరియా జిఎం మాట్లాడుతూ ఈరోజు నుండి ఈ కార్యాలయంలో పరిపాలన నిర్వహిస్తున్నామని వీలైనంత తొందరలోనే నూతన జనరల్ మేనేజర్ కార్యాలయంలో వివిధ విభాగాల అధిపతులు మరియు వారి సిబ్బందిని మరియు వారికి సంబంధించిన వసతులను ఏర్పాటు చేస్తామన్నారు. మరియు వారికి ఇంకా కావాల్సిన వసతులను త్వరగా ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ ఆదేశించడం జరిగింది. అనంతరం వారు సంస్థ డైరక్టర్(ఆపరేషన్) ఎల్.వి. సూర్యనారాయణ , డైరక్టర్ (పి అండ్ పి) కొప్పుల వెంకటేశ్వర్లు తో కలిసి నూతన కార్యాలయం ఆవరణలో ఏర్పాటుచేసిన జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే జిఎం ని సంస్థ డైరెక్టర్లు సీట్ లో కూర్చున్న సందర్భంగా అభినందనలు తెలియజేశారు మరియు జిఎం ఇతర వివిధ విభాగాల అధిపతులు వారికి కేటాయించిన సీట్లలో సందర్భంగా వారికి అభినందనలు తెలియజేశారు.అనంతరం కొత్తగూడెం ఏరియా లో నూతనంగా నిర్మించిన జనరల్ మేనేజర్ కార్యాలయంలో జాతీయ పితామహుడు మహాత్మా గాంధీ గారి 156 వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు హాజరు కావడం అయింది .ముందుగా జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి వారికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జి.ఎం మాట్లాడుతూ మాట్లాడుతూ, సత్యం, అహింస, సరళత, సమాజ సేవ వంటి గాంధీజీ ఆలోచనలు యుగయుగాలపాటు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. గాంధీజీ కలలుగన్న శుభ్రత, స్వావలంబన, నైతికత నేటి సమాజానికి కూడా అత్యంత అవసరమని తెలియజేసారు. అలాగే సంస్థ ఉద్యోగులు, కార్మికులు మరియు కుటుంబ సభ్యులు గాంధీజీ బాటలో నడవాలని, అందరూ కలసి స్వచ్ఛత కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని గాంధీజీ స్వప్నాన్ని నెరవేర్చాలని, తరతరాలకు గాంధీజీ జీవితం ప్రేరణ అని గుర్తుచేసిన జనరల్ మేనేజర్ , దేశం మరియు సింగరేణి అభివృద్ధికి గాంధీజీ సిద్ధాంతాలను మనమందరం ఆచరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు, జిఏం తో పాటు ఎస్ఓటు జిఎం జీవి కోటిరెడ్డి, గుర్తింపు సంఘం ఏఐటియుసి కొత్తగూడెం ఏరియా బ్రాంచ్ సెక్రటరీ వి.మల్లికార్జునరావు ప్రాతినిధ్య సంఘం సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గౌస్, అధికారుల సంఘం జనరల్ సెక్రెటరీ ఏ ఉపేంద్ర బాబు, డీజీఎం (పర్సనల్) జి.వి మోహన్ రావు, డీజీఎం ( ఐఈడి) ఎన్. యోహాను ఇతర విభాగాల అధిపతులు అధికారులు కార్యాలయ సిబ్బంది కాంట్రాక్టు ఉద్యోగులు యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు.




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అక్టోబర్ 2వ తేదీ, గురువారం, మహాత్మా గాంధీ జయంతి మరియు లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణ అధ్యక్షత వహించారు. మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ మాట్లాడుతూ:"మహాత్మా గాంధీ అహింస, సత్యాగ్రహం ద్వారా స్వాతంత్ర్య సమరానికి మార్గదర్శకుడు. ఆయన ఆలోచనలు శాంతి, సహనం, సత్యానికి ప్రతీక. లాల్ బహదూర్ శాస్త్రి నిజాయితీ, సాదాసీదా జీవనశైలి, దేశ సేవలో అహర్నిశలు శ్రమించి ప్రజల మనసుల్లో నిలిచిపోయారు. 'జై జవాన్ %–% జై కిసాన్' నినాదం ద్వారా ఆయన రైతు, సైనికుడి ప్రాధాన్యతను ప్రతిబింబించారు." అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బార్ ఉపాధ్యక్షులు జి. గోపికృష్ణ, ప్రధాన కార్యదర్శి భాగం మాధవరావు, సహాయ కార్యదర్శి కాసాని రమేష్, కార్యవర్గ సభ్యులు ఉప్పు అరుణ్, కే. చిన్నికృష్ణ, మాలోత్ ప్రసాద్, అడపాల పార్వతి, సీనియర్ మరియు జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు సహకరించండి.

### సింగరేణి సి అండ్ ఏండి బలరాం ను కలిసి విజ్ఞప్తి చేసిన ఎమ్మెల్యే కూనంనేని



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం పట్టణం, పరిసర ప్రాంతాల అభివృద్ధి, ప్రజలకు కావాల్సిన మౌలికవసతుల కల్పనకు సింగరేణి సంస్థ ద్వారా సహకరించాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాంను కలిసి కోరారు. మంగళవారం సంస్థ ప్రధానకార్యాలయంలో సి అండ్ ఏండిని కలిసి పలు ప్రతిపాదనలు ఆయనముందుంచారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ జిల్లా కేంద్రమైన ఆర్టీసీ బస్టాండ్ నూతన భవనాలకు సంస్థ ద్వారా నిధులు మంజూరు చేయాలని, సిఎస్ఆర్ ఫండ్ సాధ్యమైనంత త్వరగా మంజూరు చేయాలనీ కోరడం జరిగిందని కూనంనేని తెలిపారు. పోస్టాఫీసు సెంటర్ నుంచి డిఎస్పి ఆఫీసు మీదుగా హేమచంద్రాపురం గ్రామంవరకు వున్నా రోడ్డు సింగరేణి సంస్థ భారీ వాహనాల రాకపోకలవల్ల శిధిలమైందని, దీన్ని సింగరేణి యాజమాన్యమే పునర్నిర్మించి ప్రజల అసౌకర్యాన్ని నివారించాలని కోరామని తెలిపారు. సింగరేణి కార్మిక వాడలు, ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు కావల్సిన మౌలికవసతుల కల్పనకు యాజమాన్యం చొరవ చూపాలని, రుద్రంపూర్, రామవరం తదితర ప్రాంతాల్లో మాజీ కార్మికులు నివసిస్తున్న క్వార్టర్లను వారికే స్వాధీనంచేసి విద్యుత్, త్రాగునీటి వసతి కల్పించాలని కోరామన్నారు. కార్మికవాడల్లో శిథిలమైన రోడ్లను నిర్మించాలని, నూతన భూగర్భ గనుల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరామని, తన ప్రతిపాదనపై అధికారి సానుకూలంగా స్పందించారని తెలిపారు. కూనంనేని వెంట సిపిఐ, ఏఐటీయూసీ నాయకులు ఎస్ కె. సాబీర్ పాషా, వంగ వెంకట్, ఎస్ వి రమణమూర్తి తదితరులు వున్నారు.

## 3 ఇంక్లైన్ లో అంగరంగ వైభవంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించిన.

### సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు, ఉమ్మడి 3 ఇంక్లైన్ పంచాయతీ మాజీ ఉపసర్పంచ్ బరిగెల సంపూర్ణ.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం కేంద్రంలోని సింగరేణి కార్మిక ప్రాంతమైన చుంచుపల్లి మండలం 3 ఇంక్లైన్ గ్రామపంచాయతీ లో అంగరంగ వైభవంగా బతుకమ్మ వేడుకలను నిర్వహించిన సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కౌన్సిల్ సభ్యులు, భారత జాతీయ మహిళా సమైక్య జిల్లా గౌరవ అధ్యక్షురాలు, ఉమ్మడి 3 ఇంక్లైన్ గ్రామపంచాయతీ మాజీ ఉపసర్పంచ్ బరిగెల సంపూర్ణ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆడపడుచుల బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. బతుకమ్మ పోటీలలో గెలుపొందిన వారి వివరాలు : 1) సరోజ , భాగ్య మొదటి బహుమతి, 2) మనీ, బేరి సరోజ, రెండవ బహుమతి 3) గాండ్ల లక్ష్మి, మాధవి జాహ్నవి మూడవ బహుమతి, కన్సోలేషన్ బహుమతులు గెలుపొందారు, వీరికి బరిగెల సంపూర్ణ బహుమతులు అందజేయగా ఈ కార్యక్రమానికి భారత జాతీయ మహిళా సమైక్య సభ్యులు పద్మలత అధ్యక్షత వహించగా సిపిఐ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షు సిపిఐ కొత్తగూడెం పట్టణ కార్యవర్గ సభ్యుడు బరిగెల భూపేష్ కుమార్, కార్యక్రమం లో ఈవెంట్ మేనేజర్ బరిగెల ప్రవీణ్ కుమార్, సిపిఐ నాయకులు 3 ఇంక్లైన్ గ్రామపంచాయతీ మాజీ వార్డ్ మెంబర్ గుత్తుల సరోజ, కడలి పద్మ,గాండ్ల లక్ష్మి, తుమ్మ నర్సమ్మ, బట్టు లక్ష్మి, మనీ, భాగ్య, దేవ సాని జయ, మాధవి, ఎస్. రమాదేవి,బైరి సరోజ,బరిగెల శ్రీలత, హరీష్ కుమార్, సాయి లోకేష్ కుమార్, సాయి వర్ధిని, గాండ్ల సర్వేశ్, కల్లూరి సాగర్,గడ్డం అనిరుద్,సాయి, జై వర్ధన్, తేజ, ఆకాష్, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జాతిపిత మహాత్మా గాంధీ జీ, లాల్ బహుదూర్ శాస్త్రిజీ ల జయంతి వేడుకలు



నందిగామ ఎల్లో సింగం

తెలుగుదేశం పార్టీ నాయకులతో కలసి కాకాని నగర్ లోని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కార్యాలయంలో వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.బి

పార్టీ నాయకులు మాట్లాడుతూ మహాత్మా గాంధీ భారత జాతికి చేసిన సేవలను కొనియాడారు.భారత స్వాతంత్ర సాధనలో అనే ఆయుధంతో రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించారని పేర్కొన్నారుబిఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తెలుగుదేశంపార్టీ వివిధ హోదాలో ఉన్న నాయకులు, అనుబంద విభాగల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## విజయదశమి పర్వదినాన అమ్మవారిని పూజిస్తే సకల విజయాలు వనమా రాఘవేందర్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని పాతపాల్వంచ శ్రీమైసమ్మతల్లి ఆలయంలో. బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేందర్ ప్రత్యేక పూజలు చేశారు.దేవీ నవరాత్రుల చివరి రోజు సందర్భంగా అమ్మవారిని సర్వాంగ సుందరంగా అలంకరించారు.వనమా రాఘవ కి ఘన స్వాగతం పలికి అమ్మవారి తీర్థప్రసాదాలు ఇచ్చి ఘన సన్మానం చేసిన ఆలయ నిర్వాహకులుఈ కార్యక్రమంలో.కొత్వాల సత్యనారాయణ, బి ఆర్ ఎస్ వి కొత్తగూడెం నియోజకవర్గ అధ్యక్షులు బత్తుల మధుచంద్,పాల్వంచ పట్టణ బిఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు బట్టు మంజుల, ఆలయ కమిటీ సభ్యులు వంగ రమేష్ మసనం శరత్ బాబు కోసూరి కిరణ్ కుమార్ రౌతు మల్లేష్ బిఆర్ఎస్ నాయకులు బత్తుల నాగరాజు,ఆర్ఎంపీ డాక్టర్ శ్రీను,మేకల నాగబాబు, కొత్వాల ఆనంద్,కాలనీ వాసులు నన్నా శ్రీనివాసరావు,వీరయ్య చౌదరి,కంచర్ల రామారావు, ఎండీ హబీబ్, డి ఆర్ కె ధనుగురి రామకృష్ణ, వాసుమల్ల గౌతమ్ బండ్ల పవన్ తదితరులు పాల్గొన్నారు

## ముగ్గురు మంత్రులకు దసరా శుభాకాంక్షలు



ఖమ్మం జిల్లా ఎల్లో సింగం

ఖమ్మం.కల్లూరు మండలం నారాయణపురంలో రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి నూతన గృహప్రవేశం కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు ..ఈ సందర్భంగా మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు కి,పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి,ఎంపీ రామసహాయం రాఘురాం రెడ్డి కి,ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య కి విజయ దశమి శుభాకాంక్షలు తెలియజేశారు..

## స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ 15వ రోజు

### గాంధీ జయంతి లాల్ బహుదూర్ శాస్త్రి జయంతులను ఘనంగా నిర్వహించిన ఏరియా హాస్పిటల్



నందిగామ ఎల్లో సింగం

ఏరియా హాస్పిటల్ ప్రాంగణం లో నిర్వహించిన "స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ 15వ రోజు కార్యక్రమం%డ% గాంధీ జయంతి లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి ఘనంగా నిర్వహించిన ఏరియా హాస్పిటల్ చైర్మన్ముఖ్యఅతిధిగా మున్సిపల్ కమిషనర్ లోవరాజు పాల్గొన్నారు మహిళల ఆరోగ్యం,కుటుంబ సుస్థిరత సమాజ అభివృద్ధికి ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం ఎంతో అవసరమని ఈ సందర్భంగా పేర్కొన్నారు ముఖ్యంగా కుటుంబ ఆరోగ్యం ఆడవారి పై ఆధారపడి ఉంటుందని తెలిపారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొచ్చిన ఈ అవకాశాన్ని ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకొని అన్ని రకాల ఆరోగ్య సేవలు పొందాలని కోరారు ఈ కార్యక్రమం లో ఏ. సి. పి ఏ. బి.జి. తిలక్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజలకు అవసరమైన వైద్యం ఉచితంగా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్నదని వాటిని ఉపయోగించుకోవాలని సూచించారు ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ మండవ కృష్ణ కుమారి హాస్పిటల్ చైర్మన్ వేపూరి నాగేశ్వరరావు ఇంచార్జ్ సూపరిండెంట్ డాక్టర్ వెంకటేశ్వరరావుగైనకాలజీ సీతారావమ్మ మాదవి లత ఆర్ ఎం ఓ రమేష్ సింధూర సంపత్ మౌనిష్ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు



విజయనగరం :ఎల్లో సింగం న్యూస్.

శ్రీ గంటా రవి ఆహ్వానం మేరకు 6వ డివిజన్ లో శ్రీశ్రీశ్రీ దేవీ నవరాత్రి మహోత్సవంలో బాగంగా దుర్గాదేవీ తల్లిని మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ కర్రోతూ వెంకట నరసింగరావు , పట్టణ తెలుగు యువత అధ్యక్షులు శ్రీ మాతా బుజ్జి గారు, 49వ డివిజన్ అధ్యక్షులు శ్రీ పైడిరాజు దర్శించి దేవి మాత ఆశీస్సులతో కూటమి కుటంబసభ్యులందరు సంతోషంగా ఉండాలని కోరుకోవడం జరిగింది

## చీరాల లో ప్రభుత్వ ఆసుపత్రి కీ 23.75 కోట్ల వ్యయాన్ని మంజూరు చేసిన ఎపి ప్రభుత్వం





చీరాల ఎల్లో సింగం

చీరాల లో ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ లో భాగంగా 23.75 కోట్ల వ్యయాన్ని ప్రభుత్వ ఆసుపత్రి కీ మంజూరు చేసిన ఎపి ప్రభుత్వం 50 పడకల క్రిటికల్ కేర్ యూనిట్ భూమి పూజ కార్యక్రమం నిర్వహించిన చీరాల శాసనసభ్యులు శ్రీ మద్దులూరి మాలకొండయ్య గారు

జిల్లా వైద్య విభాగం లో ఉండే పలు సేవాలు ఈ క్రిటికల్ కేర్ లో అందుబాటులో ఉంటాయి.గుంటూరు,విజయవాడ,హైదరాబాద్ వంటి ఇతర నగరాలకు వెళ్లకుండా పేద ప్రజలకు వైద్య సేవాలు అందించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది..ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు గారికి ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారికి ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ గారికి, ఆంధ్రప్రదేశ్ హెల్త్ మినిస్టర్ సత్య కుమార్ యాదవ్ గారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశాను...ఈ కార్యక్రమంలో అధికారులు హాస్పటల్ సిబ్బంది, వివిధ హొదాల్లో ఉన్న నాయకులు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు

IdhiManchiPrabhutvam
MMKondaiah
MLAChirala
Chirala

## గోకులం షెడ్ను ప్రారంభించిన ఏపీసి డైరెక్టర్ ప్రేమ్ కుమార్ కూటమి ప్రభుత్వం నాయకులు



కుప్పం,/(ఏల్లో సింగం)

కుప్పం మండలం మల్లానూరు పంచాయతీ లో షర్మిలరెహ్మాన్ గోకులం షెడ్ "ని మంజూరు పరిచిన మన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆశిశులతో కొత్తగా ప్రారంభించిన గోకులం షెడ్ కార్యక్రమాన్నికి విచ్చేసినటువంటి ఏ పి సి డైరెక్టర్ ప్రేంకుమార్ మరియు క్లస్టర్ కో ఇంచార్జ్ విభూషన్ మరియు యూనిట్ ఇంచార్జ్ దామోదరం మరియు పార్టీ అధ్యక్చులు రమేష్ మరియు పంచాయతీ కార్యదర్శి రమ్యలక్ష్మి మేడం మరియు బూత్ ఇంచార్జెస్ నాగార్జున్,వెంకటేష్, జయప్రకాశ్, ఏ పి సి డైరెక్టర్ ప్రేంకుమార్ మరియు క్లస్టర్ కో ఇంచార్జ్ విభూషన్ మరియు యూనిట్ ఇంచార్జ్ దామోదరం మరియు పార్టీ అధ్యక్చులు రమేష్ మరియు పంచాయతీ కార్యదర్శి రమ్యలక్ష్మి మేడం మరియు బూత్ ఇంచార్జెస్ నాగార్జున్,వెంకటేష్, జయప్రకాశ్, సుభాష్ మరియు సింగల్ విండో డైరెక్టర్ అన్నాదొరై మరియు కె ఎస్ ఎస్ వెంకటేష్, హరికృష్ణ మరియు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన టీడీపీ నాయకులు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలుపుకుంటూ జై టీడీపీ, జై చంద్రబాబు నాయుడు

## దుర్గా దేవికి కుటుంబంతో కలిసి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి



శృంగవరపుకోట ఎల్లో సింగం ప్రతినిధి

శృంగవరపుకోట నియోజకవర్గ శాసనసభ్యురాలు కోళ్ల లలిత కుమారి విజయదశమి పర్వదినం సందర్భంగా శృంగవరపుకోట మండల కేంద్రంలో కూడా దుర్గాదేవి అమ్మవారి దేవాలయంలో కుటుంబంతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు ముందుగా దేవాలయ అర్చకులు మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యే కు సాదర స్వాగతం పలికారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోళ్ల మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉన్న ఐదు మండలాల ప్రజలకు దుర్గమ్మ ఆశీస్సులు ఉండాలని ఆ దుర్గాదేవి అమ్మవారిని కోరినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మరియు పీఏసీఎస్ చైర్మన్ జీఎస్ నాయుడు,సర్పంచ్ కోళ్ల భూపాల్ నాయుడు, రాష్ట్ర ఐటీడీపీ కార్యదర్శి చక్క కిరణ్, నియోజకవర్గ ఐటీడీపీ అనకాపల్లి చెల్లయ్య,తెలుగుయువత అధ్యక్షులు వాకాడ బాలు,క్లస్టర్ ఇంచార్జ్ పెదగాడ రాజు,టౌన్ పార్టీ ఉపాధ్యక్షులు కాపుగంటి వాసు, అయ్యప్ప శేఖర్, బంగారు నాయుడు,బత్తుల సన్యాసి రావు, రాజేంద్ర మరియు కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు